ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర-లింగాల: ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టరు సుభాషిణి అన్నారు. లింగాలలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం డెంగ్యూ వ్యాధి నివారణపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాముఖ్యతని వ్వాలన్నారు. దోమకాటు వల్ల మలేరియా, డెంగూయ, చికున్‌గున్యా, మెదువాపు వ్యాధి, ఫైలేరియాసిస్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. కావున దోమ పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. శరీరాన్ని పూర్తిగా కప్పివుంచే దుస్తులను ధరించాలని, ప్రతి ఒక్కరూ రాత్రివేళ దోమకాటుకు గురికాకుండా దోమతెరలు కచ్చితంగా వినియోగించాలని తెలిపారు. అన్నిటికంటే ముఖ్యంగా ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని కోరారు.కార్యక్రమంలో మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య, సీహెచ్‌ఓ శివరామ్, సూపర్‌వైజర్ హాసియాబేగం, ఆరోగ్య కార్యకర్త భాస్కర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయం ఎదుట రైతుల ఆందోళన

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట లింగాల మండలానికి చెందిన తాతిరెడ్డిపల్లి, మురారిచింతల, ఎగువపల్లి, దిగువపల్లి, కోమన్నూతల గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో నాణ్యమైన విద్యుత్ ఇవ్వని కారణంగా తాము ఎంతో నష్టపోతున్నామన్నారు. ఈ విషయమై విద్యుత్ అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేస్తే కనీసం సమాధానం కూడా కరువైందన్నారు. సమయాభావం అనేది లేకుండా ఇష్టానుసారంగా కరెంటు వదలుతున్నారని ఆరోపించారు. దీని వల్ల సాగులో ఉన్న అరటి పంటలకు ఆటంకాలు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. నిర్దేశించిన సమయంలో విద్యుత్‌ను సరఫరా చేస్తే ప్రయోజనం ఉంటుం దన్నారు. ఈ విషయాన్ని తాము డీఈ కార్యాలయంలో అధికారులకు వివరించామన్నారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించినట్లు రైతులు వెల్లడించారు.

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఐసీడీఎస్ ముద్దనూరు ప్రాజెక్టు పరిధిలోని ఎర్రగుంట్ల, కొండాపురం, ముద్దనూరు మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానించారు. ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలోని ప్రకాశ్‌నగర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఖాళీగా ఉన్న కార్యకర్త పోస్టును బీసీ.సీ కి కేటాయించగా ముద్దనూరు మండల పరిధిలోని ఓబులాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సహాయకురాలి (ఆయా) పోస్టును ఓసికి కేటాయించారు. అలాగే కొండాపురం మండలం ఎస్.తిమ్మాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సహాయకురాలి పోస్టును కూడా ఓసీలకే కేటాయించారు. కార్యకర్త పోస్టుకు అభ్యర్థులు 01-07-2023వ తేదీ నాటికి 21 సంవత్సరాలు దాటి 35 ఏళ్లలోపు వయస్సు ఉండాలని దరఖాస్తుదారులు స్థానిక నివాస మహిళ అయి ఉండాలని ఈ పోస్టుకు విద్యార్హత పదవతరగతిలో ఉత్తీర్ణులై ఉండాలని నిబంధన ఉంచారు. సహాయకురాలి పోస్టుకు 7వ తరగతిలో ఉత్తీర్ణులై స్థానికంగా నివాసితురాలై ఉండాలన్న నిబంధన ఉంచారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ముద్దనూరులోని ఐసీడీ ఎస్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని అనంతరం 13వ తేదీ ఉదయం 11 గంటలకు జమ్మలమడుగులోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయం (ఆర్డీఓ) వద్ద ఇంటర్వ్యూలు ఉంటాయని ముద్దనూరు సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సీడీపీఓ) ఎస్.ముంతాజ్‌బేగం తెలిపారు.

3న బధిరుల వివాహ పరిచయ వేదిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లా (విజయవాడ పశ్చిమ) నగరంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 3వ బధిరుల (మూగ, చెవిటి) వధూవరుల వివాహ పరిచయ వేదికను నిర్వహిస్తున్నట్లు ఏపీ మ్యాట్రిమూనియాల్ బధిరుల సంక్షేమ సంఘం ఓ ప్రకటనలో పేర్కొంది. 3వ తేదీ ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ పరిచయ వేదిక జరుగుతుం దన్నారు. ఎటువంటి కుల ప్రతిపాదన లేకుండా, అన్ని కులాల బధిరులు వివాహ వేదికను సద్వినియోగం చేసుకోవచ్చునన్నారు. వేదికలో పాల్గొనే వారు మాక్సి సైజ్ ఫోటో, ఆధార కార్డు జిరాక్స్ తో పాటు రిజిస్ట్రషాన్ ఫీజు రూ.500 చెల్లించాలని చెప్పారు. పరిచయ వేదికకు వచ్చే యువతి, యువకులతో పాటు ముగ్గురు వ్యక్తులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పిస్తామని చైర్మన్ .వి.యాదవ రెడ్డి , అధ్యక్షుడు ఏ.శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి టి.దేవ నగేష్, టి.సత్యనారాయణ రావు మెంబెర్స్ (ప్రొద్దుటూరు), ఫోన్ నెంబర్ 7731827511 సంప్రదించవలసినదిగా కోరారు.

బ్యాంకు రుణాలపై అవగాహన

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని నల్లింగాయపల్లె పిఏసిఎస్ పరిధిలోని జి అప్పా యపల్లి గ్రామం నందును కమలాపురం డిసిసి బ్యాంక్ మేనేజర్ ఎం సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులకు బ్యాంకు రుణాలు రుణాలు పై గొర్రెలు బర్రెలు రైతులకు సంబంధిత వాహనాలు తో పాటు దీర్ఘకాలిక అప్పులు స్థలాలపై రుణాలు అందిస్తారని తెలిపారు. అంతేకాక తక్కువ వడ్డీతో బంగారు ఆభరణాలపై బ్యాంకు నందు సంబంధిత వడ్డీ రేటు ప్రకారం నగదు అందిస్తారని తెలిపారు. అంతేకాకుండా రూ 500 రూపాయలతో బ్యాంకు ఖాతా ప్రారంభించాలని తెలిపారు. బ్యాంకు షరతులపై వర్తిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జి వీరశేఖర్ సీఈవో శ్రీనివాసులు బ్యాంకు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కొత్తగా మంజూరైన పెన్షన్లను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పంపిణీ చేశారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 41వార్డులలో 500పెన్షన్లను ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిందన్నారు. మంజూరైన పెన్షన్లను ఆయా వార్డు కౌన్సిలర్ల ద్వారా లబ్దిదారులకు అందచేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అడిగిందే తడవుగా కొత్తగా పెన్షన్లను మంజూరుచేసిందన్నా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మున్సిపాల్టీలోని అన్ని వార్డులలో 500పెన్షన్లను మంజూరుచేయడం ఆనందదాయకం అన్నారు. మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య మాట్లాడుతూ మంజూరైన పెన్షన్లను ప్రభుత్వం మంజూరు చేయడం ఆనందదాయకమన్నారు.

రాష్ట్రాన్ని రక్షించుకుందాం-దేశాన్ని కాపాడుకుందాం

సీపీఐ బస్సు యాత్రను విజయవంతం చేయండి : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రాన్ని రక్షించుకుందాం -దేశాన్ని కాపాడుకుం దాం అనే నినాదంతో రాష్ట్ర వ్యాపిత సీపీఐ బస్సు యాత్రను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య కోరారు. శుక్రవారం సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం రాయచోటి సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అతిథిగా హాజరైన జి ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన వ్యవస్థలను అస్తవ్యస్తం చేస్తూ ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. హరిజనులపై గిరిజనులపై కార్మికులపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకులపై పోలీసులు ద్వారా అక్రమ కేసులు అక్రమ అరెస్టులు చేయిస్తు ప్రజా స్వామిక హక్కులను హరిస్తున్నారు. సభలు సమావేశాలు పెట్టుకోవడానికి వీలులేకుండా బ్రిటీష్ చట్టాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకొస్తున్నాడన్నారు. రాష్ట్రంలో నాలుగున్నర సంవత్సర కాలంలో ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజానీకానికి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఘోరంగా వైఫల్యం చెందారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భటన్లు మీద భటన్లు నొక్కి పదికోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై పన్నులు మీద పన్నులు వేసి ప్రజల నడ్డివిరుస్తున్నాడని విమర్శించారు ల్యాండ్ శాండ్ మైన్ వైన్ రాష్ట్రంలో యదేచ్ఛగా దోపిడీ జరుగుతున్నదని దోపిడీ వర్గాల నుంచి రాష్ట్రాన్ని రక్షించుకుందాం అన్నారు. దేశంలో జరుగుతున్న అల్లర్లను అరికట్టడంలో మోడీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. మోడీ పాలనలో దేశ అభివృద్ధి సూన్యం అన్నారు.మహిళల బట్టలు విప్పి నడిబజారులో ఊరేగిస్తున్న దోషులను శిక్షించడంలో చేతకాని ప్రధాని లాగా మోడీ మౌనంగా ఉన్నాడని ఆరోపించారు. హిందువులు ముస్లిం ల మధ్య ఇతర మతాల మధ్య తగాదాలు పెడుతూ మోడీ చోద్యం చూస్తున్నాడన్నారు.ఎన్నో త్యాగాలు పోరాటాలు ప్రజా ప్రతినిధుల రాజీనామాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటు వ్యక్తులకు తెగనమ్మడానికి మోడీ ప్రభుత్వం సిద్ధమైందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలును కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా తాకట్టు పెట్టడానికి మోడీ ప్రయత్నాలు చేస్తున్నాడని విమర్శించారు. సెప్టెంబర్ 6న రాయచోటి లో 7వ తేదీన మదనపల్లి లో జరిగే సీపీఐ బస్సు యాత్ర బహిరంగ సభలను విజయవంతం చేయాలని ఆయన జిల్లా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు, సహాయ కార్యదర్శి మహేష్, రాష్ట్ర సమితి సభ్యులు కృష్ణప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు మనోహర్ రెడ్డి, సాంబశివ, సిద్దగాళ్ళ శ్రీనివాసులు, సుమిత్రమ్మ, మురళి, సుదీర్ కుమార్, కోటేశ్వరరావు, వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షురాలు సరోజమ్మ, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, ఏఐటీయూసీ రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, హరి తదితరులు పాల్గొన్నారు

ఆడుదాం సరే.. కరువు మాటేమిటీ? డాక్టర్ కుంచం

విశాలాంధ్ర-పులివెందుల: క్రీడలపై అవగాహన కల్పించేందుకు అక్టోబరు 2వ తేదీ నుంచి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడలు అన్న కార్యక్రమాన్ని నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిందని, అందుకు తాము స్వాగతిస్తామని అయితే కరువు మాటమేమిటని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ మొదలుకుని ఇప్పటి వరకు అంటే సుమారు 80రోజులకుపైబడి పదును వర్షాలు లేవన్నారు. పులివెందుల ప్రాంతంలో పూర్తిగా కరువుచాయలు అలముకున్నాయన్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశనగ పంట వర్షాభావం వల్ల బొందుకు కూడా పనికిరాకుండా పోయిందన్నారు. దీని వల్ల పశువులకు గ్రాసం తీవ్రస్థాయిలో కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు. జిల్లాలో అక్కడక్కడా కురిసిన వానల వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనంలేదన్నారు. కడప జిల్లాను కరువు ప్రాంతంగా తక్షణమే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అందుకు రైతులను ఆదుకునే దిశగా ప్రత్యామ్నాయం కల్పించాలని ఆయన కోరారు.

టీబీ వ్యాధి గ్రస్థులకు పోషకహారం పంపిణీ

విశాలాంధ్ర-పీలేరు:- టీబీ వ్యాధి గ్రస్థులకు పోషకహారం పంపిణీ చేయడం జరి గింది. స్థానిక పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. చంద్రశేఖర్ మరియు వారి సిబ్బంది చే ఏడు మంది టీబీ వ్యాధి గ్రస్తులుకు చివరి,(ఆరవ) విడత పోషకహార పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ టీబీ వ్యాధి గ్రస్థులకు మంచి పోషకహారం అందివ్వడం వలన వారు తొందరగాకోలుకుంటారని, ఇదిరోగికీ మరియు సమాజానికి కూడా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.సమాజంలొ ప్రతి ఒక్కరూ తమ భాద్యత గా ఒక టీబీ వ్యాధి గ్రస్తుడు ను దత్తత తీసుకొని పోషకహారం అందించే విధంగా సహకరించగలని అన్నారు. టీబీ వ్యాధి గ్రాస్థులకు ఆరవ విడత పోషకహారం వితరణ చేసిన దాతల వివరాలు డాక్టర్.కరీముల్లా డాక్టర్ .అరుణ, లావణ్య, ఆఫీస్ సూపరింటెండెంట్, వసంత ఫార్మసీస్టు ,కీర్తన బయో మెడికల్ ఇంజనీర్. షాహినా స్టాఫ్ నర్స్.ఈ కార్యక్రమంలొ డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, పీలేరు టిబి యూనిట్ వైద్యాధికారి, టీబీ సూపెర్వైసోర్స్ పవన్ కుమార్ ,మోహన్ పాల్గొన్నారు.

ప్రజలకు అండగా అఖిల భారత మానవ హక్కుల సంఘం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : అఖిల భారత మానవ హక్కుల సంఘం ఆఫీస్ నందు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రజలకు ఏ ఇబ్బందులు వచ్చిన మా దృష్టికి తీసుకొచ్చిన యెడల సంబంధిత అధికారుల కు తెలియపరచి న్యాయం చేయుటకు ప్రయత్నిస్తామన్నారు. పేద ప్రజలు సమస్యలు ఏవైనా సరే మా దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి పరిష్కారం కొరకు పై అధికారుల దృష్టికి తీసుకుపోయి వారికి పూర్తిగా న్యాయం చేయుటకు మా వంతుగా ప్రయత్నిస్తామని పత్రిక ముఖంగా మీడియా ముఖంగా ప్రజలకు తెలిపారు. పుట్టగొడుగుల్లా వెలుస్తున్న మానవ హక్కుల సంఘాల గురించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవ హక్కుల సంఘా ల పేరుతో అధికారులను బెదిరించడం డబ్బులు వసూలు చేయడం వాటి గురించి అధికారులు గమనించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నేషనల్ చైర్మన్ డాక్టర్ దువా వారి దృష్టికి సమస్యల పైన వచ్చిన ప్రతి ఫిర్యాదును వారి దృష్టికి తీసుకుపోయి పూర్తిగా న్యాయం చేయుటకు సంబం ధించిన అధికారులు దృష్టికి తీసుకపోయి ప్రతి సమస్యను పరిష్కరించడమే ధ్యేయంగా అఖిల భారత మానవ హక్కుల సంఘం ప్రయత్నిస్తుందని సభ్యులందరం తెలిపారు. ఈ సమావేశంలో గంగన్న, ముత్యాల ప్రసాదరావు, ఫణి రావు, జి శ్రీనివాసులు పాల్గొన్నారు.

మురుగుకాలువను పొడిగించండి: జడ్పీటీసీ బాలయ్య

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని వలసపల్లె రస్తాలో మురుగు కాలువను వంక వరకు పొడిగిం చడం ద్వారా వర్షాకాలంలో రోడ్డుపై నీరు ప్రవహించకుండా చూడాలని ఎర్రగుంట్ల జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డిని కోరారు. శుక్రవారం బాలయ్య చైర్మన్‌ను కలిసి ఈ విష యంపై చర్చించారు. వలసపల్లె వంకపై ఉన్న వంతెన కొంత మేర దెబ్బతిన్న నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా వంతెన పనులు చేపట్టబోతున్నట్లు బాలయ్య చైర్మన్‌కు వివరించారు. మురుగు కాలువ అర్థాంతరంగా కొద్దిదూరంలో నిలిచిపోవడంతో వర్షాకాలం రోడ్డుపై నీరు చేరే అవకాశం ఉందని ఇదే పరిస్థితి ఏర్పడితే వలసపల్లె, తుమ్మలపల్లె, ఎలంకూరుపల్లె గ్రామాలకు రాకపోకలు స్థంభించే ప్రమాదం ఉందని బాలయ్య చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయం ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డితో కూడా చర్చించడం జరిగిందని బాలయ్య పేర్కొన్నారు. పురపా లిక ద్వారా డ్రైనేజీ కాలువను వలసపల్లె వంక వరకు నిర్మిస్తే ప్రయోజనం ఉంటుందని బాలయ్య చెప్పుకొచ్చారు. చైర్మన్ మాట్లాడుతూ పురపాలికలో నిధుల సాధ్యాసాధ్యాలను పరిశీలించి సమస్య పరిష్కారానికి వీలుగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం హర్షవర్ధన్‌రెడ్డి, బాలయ్యతో పాటు మున్సిపల్ కమీషనర్ జగన్నాథ్, కాంట్రాక్టర్ రామచంద్రా రెడ్డి, కౌన్సి లర్ మహమ్మద్ ఆలీ, ఏఈ సురేష్‌బాబు, ఆర్ఓ గంగిరెడ్డి తదితరులు వ్యవసా య మార్కెట్‌యార్డు ప్రాంగణానికి చేరుకున్నారు. ఇక్కడ నిర్మాణం పనులు పూర్తి చేసుకున్న మున్సిపల్ కార్యాలయ భవనం, అర్బన్ హెల్త్ సెంటర్‌లను ఈ నెల 8వ తేదీ ప్రారంభించనున్న నేపథ్యంలో వీరు ఏర్పాట్లను పరిశీలిం చారు.

నేడు విడతల వారీగా విద్యుత్ కోత

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని 220 కె.వి సబ్‌స్టేషన్ లో ఉన్నటువంటి కంట్రోల్ ప్యానెల్ లు మార్పు చేయదలచిన కారణంగా కోడూరు 1 అండ్ 2 ఫీడర్ పరిధిలో అనగా కోడూరు, మామిడికాయల యార్డు, జంగిటి వారిపల్లి, శెట్టిగుంట, బొమ్మవరం ప్రాంతాలలో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, విపిఆర్ కండ్రిక, అనంతరాజుపేట, తూర్పుపల్లి, కె.బుడు గుంటపల్లి, నాగవరం, వివి కండ్రిక సబ్‌స్టేషన్ పరిధిలో 2 గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్తు సరఫరా లో కోత ఉంటుందని విద్యుత్ వినియోగదారులు గుర్తించి ట్రాన్స్ కో అధికారులకు, సిబ్బందికి సహకరించాలని ట్రాన్స్ కో డిఇఇ ఎం భాస్కరరావు పేర్కొన్నారు.

ఇడుపులపాయకు చేరుకున్న షర్మిల

విశాలాంధ్ర-వేంపల్లె: వైఎస్సార్‌సీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల శుక్రవారం సాయంత్రం 6గంటల ప్రాంతంలో వేంపల్లె మండలం ఇడుపులపాయకు చేరుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. హైదరా బాద్ నుంచి షర్మిల కడప విమానా శ్రయానికి చేరి అనంతరం రోడ్డు మార్గం గుండా వేంపల్లె మండ లం ఇడుపులపాయ వైఎస్సార్ వ్యవసాయ క్షేత్రానికి చేరారు. దివంగతనేత, సమైక్యాంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్దంతిని పురస్కరించుకుని శనివారం ఉదయం తండ్రి వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పించనున్నట్లు తెలిసిం ది. అలాగే కాంగ్రెస్‌పార్టీలో వైఎస్సార్‌సీపీ టీ విలీనం భవిష్యత్ కార్యాచరణపై ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆ మేరకు షర్మిల పార్టీ శ్రేణులకు సమాచారం అందించినట్లు తెలియవచ్చింది.

ఓటర్లను మోసం చేసేందుకే గ్యాస్ ధర తగ్గింపు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఓటర్లను మోసం చేసేందుకు ఈరోజు బిజెపి 200 ధర గ్యాస్ సిలిండర్ మీద తగ్గించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య విమర్శించారు. శుక్రవారం రోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ తొమ్మిదేళ్లలో ఏ రోజు గ్యాస్ ధర తగ్గించని బిజెపి ఇప్పుడు రాబోయే ఐదు రాష్ట్రాల ఎలక్షన్లను చూసుకొని ఓటర్లను ప్రభావితం చేసి వారిని ప్రసన్నం చేసుకోవడానికి ఇలాంటి జిమ్మిక్కులు చేస్తుందన్నారు. మీరు ఏం చేసినా కూడా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు మోడీ ఇది మీరు గుర్తించాలన్నారు. ఒక పక్క కరోనా విలయ తాండవం చేస్తూ ప్రజలు తినడానికి తిండి లేక ఇబ్బందులు పడే సమయంలో కూడా మీరు గ్యాస్ ధరలు పెంచడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు మీకు కనబడని మహిళలు ఈరోజు ఎలక్షన్లు దగ్గరకు వచ్చే లోపల కనబడ్డారా అని విమర్శించారు. 450 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను ఈరోజు 1200 రూపాయలు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. 200 కాదు మొత్తం 700 గా తగ్గించి దేశ ప్రజలకు 500 రూపాయలకే సిలిండర్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం కమలాపురం అధ్యక్షుడు అశోక్ రావు పాల్గొన్నారు.

టీడీపీ మినీ మేనీఫెస్టోలోని పథకాలపై అవగాహన

విశాలాంధ్ర - మైదుకూరు : చాపాడు మండలం శిద్దారెడ్డి పల్లె గ్రామంలో బాబు షూరిటీ భవిష్యతుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి నారా చంద్ర బాబు నాయుడు విడుదల చేసిన టీడీపీ మినీ మేనిఫెస్టో లోని పథకాలు మహా శక్తి పథకం ద్వారా ఏటా కుటుంబానికి 3 సిలిండర్లు ఉచితం ,మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,ఇంట్లో ఎంత మంది చదువుకుంటున్న పిల్లల తల్లులకు ఏటా 15 వేలు,నిరుద్యోగ భృతి,రైతులకు ఏటా 20 వేల పంట సహాయం తదితర పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రతిఒక్కరికి వివరించారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికలలో టీడీపీ కి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.నేను రెండు సార్లు పోటీ చేసి ఓడిపోయాను. ఈ సారి నాకు ఒక్క అవకాసం ఇచ్చి గెలిపించాలని పుట్టా కోరారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి తో పాటు వై.వి.సుబ్బారెడ్డి, సుబ్బిరెడ్డి, ప్రతాప్ రెడ్డి తోపాటు టిడిపి నాయకులు,పుట్టా ప్రభాకర్,మిల్లు శీను,నారాయణ రెడ్డి,సుదర్శన్,నారపురెడ్డి, శీను,కిరణ్,అశోక్, తోపాటు తదితర సీనియర్ నేతలు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సిద్దవటం : ఉపాధి హామీ పనుల గుర్తింపు కోసం గ్రామ సభలు ఏర్పాటు చేసి కూలీలకు పనులు కల్పించాలని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన సిద్దవటం లోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పనులు కల్పించేందుకు గ్రామ సభలను ఏర్పాటు చేసి స్థానిక ప్రజా ప్రతినిదులకు తెలియజేయాలన్నా రు. అందరికీ ఉపయోగ పడే పనులను ఉపాధి హామీ ద్వారా చేయించాల న్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలన్నారు. రాత్రి వేళల్లో తరచూ విద్యుత్ పోవడంపై ఎమ్మెల్యే దృష్టికి పలువురు సర్పంచ్లు తీసుకెళ్లారు. రాష్ట్రంలో కరెంటు కోతలు ఉన్నవి వాస్తవేమని ఎమ్మెల్యే అన్నారు. విద్యుత్ ఏఈ జయచంద్ర మాట్లాడుతూ ఓవర్ లోడ్ వల్ల విద్యుత్ను నిలుపుదల చేస్తున్నారని అంతే తప్ప ఎక్కడా కూడా సమస్య లేదన్నారు. నేకనాపురం గ్రామ ప్రజలకు రేషన్ అందడం లేదని స్థానిక ఎంపీటీసీ చంద్రశేఖర్రెడ్డి ప్రశ్నించగా, శాశ్వీత పరిష్కారం కోసం పూర్తిగా రేషన్ అందే విధంగా ఉన్న తాధికారులకు నివేధిక పంపామని తహసీల్దారు లక్ష్మీదేవి తెలిపారు. పలు భూసమస్యలు పరిష్కారం కాలేదని పలువురు సభ దృష్టికి తీసుకెళ్లగా రికార్డు ప్రకారం ఆన్లైన్లో ఉన్నవా, లేవా, అని చూసి సమస్యలను పరిష్కరిస్తామని, అంతే తప్ప ఎక్కడ పడితే అక్కడ సంతకాలు చేస్తే మా ఉద్యోగంపై సమస్యలు వస్తాయని, గతంలో ఏమి జరిగిందో నాకు తెలియదు కానీ, రికార్డు పరంగా పోతానని తహసీల్దారు అన్నారు. తాగునీటి సమస్యల లేకుండా గ్రామ పంచాయతీలలో చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఎంఈఓ శంకరయ్య మాధవరం-1 గ్రామ పంచాయతీలోని వెంకటేశ్వరాపురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఆట స్థలం లేదని పాఠశాలకు సమీపం లోని ప్రభుత్వ స్థలం ఉందని దాన్ని ఆటస్థలంకు కేటాయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెల్లగా ప్రభుత్వ స్థలం అయితే పాఠశాల ఆట స్థలం కు కేటా యిస్తామని ఎమ్మెల్యే అన్నారు. సిద్దవటం సీహెచ్సీ, మాధవరం, పి. కొత్తపల్లె పిహెచ్సీల వైద్యాధికారాలు మండల సమావేశానికి రాక పోవడంతో వారికి మెమోలు జారీ చేయాలని ఎంపీడీఓకు ఎమ్మెల్యే అదేశించారు. మండల అధికారులతో పరిష్కారం కాని సమస్యలను కలెక్టర్, ఆర్డీఓ దృష్టికి తీసుకెళి పరిష్కారం దిశగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉపాసి శ్రీకాంత్రెడ్డి, ఎంపీపీ వెంకటమ్మ, జగదీష్ కుమార్రెడ్డి, ఉప మండలా ధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, మల్లేశ్వరి, సయ్యద్ నూర్, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీఓ జవహర్ బాబు, తహసీల్దారు లక్ష్మిదేవి, డిప్యూటీ తహసీల్దారు రాజేష్ క్రిష్ణ, ఎంఈఓ శంకరయ్య, వ్యవసాయాధికారి రమేష్ రెడ్డి, ఏపిఎం వెంకటేష్, జయచంద్ర, సుబ్రమణ్యం, వెంకటేశ్వర్లు, చెన్నయ్య, శివశంకర్ రెడ్డి, రాజశేఖర్రెడ్డి, వార్డెన్లు లక్ష్మీదేవి, శంకరయ్య, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

మిస్టరీ హత్యలు...

- మదనపల్లిలో రైతు దారుణ హత్య- మర్చి20లో ఉరేసుకుని కొడుకు ఆత్మహత్య..
- ఆగస్టు10న మృతుని తల్లి రవణమ్మ అనుమానాస్పద మృతి..
- ఇప్పుడు అదే కుటుంబంలోనే రైతు ఓబుల్ రెడ్డి దారుణ హత్య..
- ఆరు నెలల వ్యవధిలో కుటుంబంలోని ముగ్గురు మృతి..

విశాలాంధ్ర-మదనపల్లి : ఇంతకీ ఆ ఇంట్లో ఏమి జరుగుతోంది...? ఆరు నెలల వ్యవధిలోనే మృత్యువు ముగ్గరిని కబలించింది. చేతికందివచ్చిన కొడుకు వరపన కిరణ కుమార్ రెడ్డి(23) ఈ ఏడాది మార్చి నెల 20వ తేది ఇంట్లోనే ఉరి వేసుకుని బలవన్మరణం చెందగా, ఆగస్టు 10న రాత్రి అతని తల్లి వరపన రమణమ్మ (40) ఉరి వేసుకుని అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. కొడుకు అనంత లోకాలకు వెళ్లిపోయాడు అన్న బెంగతో ఆమె ఉరి వేసుకుని ఆత్మహత్య చేస్తుందని అందరూ అనుకున్నారు. ఆమె చనిపోయి 20 రోజులు కూడా తిరగకనే ఆగస్టు 31రాత్రి వరపన ఓబుల్ రెడ్డి (48) తలపై ప్రత్యర్థులు పథకం ప్రకారం బండరాయితో కొట్టి అతికిరాతకంగా చంపారు. ఒకే ఇంట్లో ఆరు నెలల వ్యవధిలో ఒకరి తర్వాత మరొకరు రక్త సంబంధీకుల మిస్టరీ మరణాలపై మదనపల్లిలో కలకలం రేపుతోంది. ఆ ఇంట్లో ఏమి జరుగు తోంది. ఈ హత్యల వెనుక ఎవరో ఉన్నారని అని జోరుగా చర్చ సాగుతోంది. ఇన్నాళ్లు కిరణ్ కుమార్ రెడ్డి అతని తల్లి రమణమ్మ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారనుకున్న అక్కడి ప్రజలు. ఓబుల్ రెడ్డి హత్యతో ఉలిక్కి పడ్డారు. ముమ్మాటికి మూడు మిస్టరి హత్యలేనని జోరుగా చర్చించుకుంటున్నారు. ఈ హత్యల వెనుక ఎవరి హస్తం ఉంది. దేనికోసం ఇలా ప్రాణాలను తీస్తున్నారు. అంటూ లక్షలాది ప్రశ్నలు పలువురి మదిలను తొలిచేస్తున్నాయి.

ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లి మండలం, కోళ్లబైలు పంచాయతి, కట్లాటపల్లికి చెందిన వరపన ఓబుల్ రెడ్డికి వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమి మదనపల్లి నీరు గట్టుపల్లి కోళ్ల బైలు రోడ్డులో సుమారు 10 ఎకరాలు ఉంది. ఇటీవలే పల్లి నుంచి వచ్చి వ్యవసాయ పొలంలోనే బోరు వేసి గుట్టపైన ఇల్లు నిర్మించుకున్నారు. రకరకాల పళ్ల పూల తోటలు వ్యవసాయ పంటలు సాగు చేస్తూ హాయిగా సాగిపోతున్న ఆ పచ్చని సంసారంలో వారి ఏకైక కుమారుడు వరపన కిరణ్ కుమార్ రెడ్డి ఉరివేసుకుని బలవన్మరణం చెందడం తీవ్రంగా కలిసి వేసింది. కొడుకు ఆత్మహత్య చేసుకున్న ఇంట్లో పెట్టిన తలుచుకుంటూ ఉండలేక ఆ తల్లిదండ్రులు కోళ్ల బైలు బయ్యా రెడ్డి కాలనీలోని అద్దె ఇంటిలోకి మకాం మార్చారు. ఆ ఇంట్లోనే నెలల వ్యవధిలో కిరణ్ కుమార్ రెడ్డి తల్లి రమణమ్మ ఉరి వేసుకుని అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. ఆమె చని పోయిన 20 రోజులు కూడా తిరగకనే ఆమె భర్త వరపన ఓబుల్ రెడ్డి 48 గురువారం అర్ధరాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. బండరాళ్లతో తలపై మోదీ అతి కిరాతకంగా హత్య చేసి చంపేశారు. సంఘటన స్థలములో 500 రూపాయల నోట్ల కట్టలు, బీడీ సిగరెట్లు ఇతర సామాగ్రి పక్కనే పడి ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. హత్య ఉదంతం శుక్రవారం ధాబాల వ్యాపించి రైతు ఓబుల్ రెడ్డి దారుణ హత్య పట్టణ ప్రజల్ని ఉలిక్కిపడేలా చేసింది. రైతు తల పగలగొట్టి అతికిరాతకంగా హత్య చేసి ఇంటి వద్ద మృతదేహాన్ని వేశారని కుటుంబ సభ్యులు మదనపల్లి రూరల్ పోలీసులకు సమాచారం అందించడంతో, స్పందించిన మదనపల్లి డిఎస్పి కేశప్ప, రూరల్ సీఐ సత్య నారాయణ, ఎస్ఐలు వెంకటేష్, సుధాకర్ లతో పాటు క్లూస్ టీం ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించా రు. హత్యకు గల కారణాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది. ఓబుల్ రెడ్డి హత్య వెనుక బలమైన కారణాలు లేకపోలేదని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఒకే కుటుంబాన్ని అంతమొందించడానికి వారికున్న కోట్లాది రూపాయల విలువచేసే భూములు, ఇతర సంబంధాలపై జోరుగా చర్చ సాగుతోంది. పోలీసులు విభిన్న కోణాల్లో లోతుగా దర్యాప్తు చేస్తే మిస్టరీ హత్యల ను చేదించవచ్చునని చెబుతున్నారు. పోలీసులు హత్య కేసు మిస్టరీని ఛేదిస్తారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



రైతాంగ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

ఏపీ రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : రైతుల కోర్కె దినం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో రైతు సంఘం శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద పతాకాన్ని జిల్లా రైతు సంఘం గౌరవాధ్యక్షులు గాలి చంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో తగినంత వర్షపాతం లేక రైతులు పంటలు సాగు చేయడం నిలిపివేశారని మరో ప్రక్క కేసీ కెనాల్ నీళ్ల కూడా రైతాంగానికి అందే పరిస్థితి లేకపోవడం అత్యంత బాధాకరమన్నారు. రైతులకు అవసరమైన ఈ విత్తనాలు ఎరువులు పురుగుమందులు 90% సబ్సిడీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాటు ధరల కోసం డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. మరో పక్క బ్రహ్మం సాగరు గండికోట ఎద్దుల ఈశ్వర్ రెడ్డి జలాశయం లో నీళ్లు ఉన్నప్పటికీ పంట కాలువ లేకపోవడంతో రైతులకు ఉపయోగపడటం లేదన్నారు తక్షణం పంటకాలను నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంవి సుబ్బారెడ్డి ఉపాధ్యక్షులు బాలచంద్రయ్య ఏఐటియుసి నాయకులు బాదుల్లా, ఏఐవైఎఫ్ నాయకులు మైనుద్దీన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, డి హెచ్‌పి స్ జిల్లా అధ్యక్షులు మునయ్య, రైతు సంఘం కార్యకర్తలు కొండయ్య, గురవయ్య, పకీరప్ప పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం జగనన్న ధ్యేయం

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజా సంక్షేమం జగనన్న ధ్యేయమని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు అన్నారు. పట్టణ పరిధిలోని అన్ని సచివాలయాల పరిధిలో వైఎస్సార్ పెన్షన్ కానుక కింత నూతనంగా మంజూరైన కార్డులను లబ్దిదారుల కు శుక్రవారం వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే పింఛన్ కూడా ఒకటో తేదీ ఉదయమే ఇంటి వద్దకే అందజేయడం జగన్ సుపరిపాలనకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో పొరసరఫరా శాఖ డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్ లక్ష్మిప్రసన్న, గుల్జార్, రజియా జెసిఎస్ కన్వీనరు చంద్రమౌళి, వైసీపీ నాయకులు రసూల్, రంగాపురం మదుసూధన్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, వీరారెడ్డి, రిశంకర్, రంగారెడ్డి, అంకాలమ్మగుడి చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

80కొత్త పింఛన్లు మంజూరు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల నగర పంచాయతీకి సంబందించి తాజాగా 80 కొత్త పింఛన్లు మంజూరయ్యాయి. శుక్రవారం తన ఛాంబరులో లబ్దిదారులకు చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి పింఛన్ మొత్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి నేటి వరకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సామాజిక పింఛన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ పగడాల జగన్నాథ్, ఆర్‌ఓ గంగిరెడ్డి, కౌన్సిలర్ ఎరికల్‌రెడ్డి పాల్గొన్నారు.

పెన్షన్ పునరుద్దరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధిలోని ఆరవ వార్డులో నివాసం ఉంటున్న సయ్యద్ చిన్నఖాజా అనే ఒంటరి వ్యక్తికి సాంకేతిక కారణాలతో ఆగిపోయిన సామాజిక పింఛన్ ను పునరుద్ధరించగలిగామని ఆ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నాగిరెడ్డి సచివాలయ అడ్మిన్ సురేంద్రతో కలిసి చిన్నఖాజాకు పింఛన్ మొత్తాన్ని అందజేశా రు. చిన్న ఖాజా అంశంలోని సాంకేతిక తప్పిదాలను ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, కమీషనర్ జగన్నాథ్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించ గలిగామని నాగిరెడ్డి వివరించారు. పింఛన్ పునరుద్దరించడం పట్ల చిన్న ఖాజా నాయకులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు యువకుడు మృతి

విశాలాంధ్ర - కమలాపురం : నగర పంచాయతీ పరిధిలో బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో శుక్రవారం ప్రమాదవ శాత్తు ఆటో బోల్తా. పడి గౌస్ (16) అనే యువకుడు మృతి చెందినట్లు ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు నగరంలోని బీడీ కాలనీకి చెందిన దస్తగిరి కుమారుడు గౌస్ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చే మార్గమధ్యంలో యువకుడు మృతి. చెందాడని స్థానిక వైద్యులు తెలిపారు. శవ పరీక్ష నిమిత్తం కడప రిమ్స్ తరలించారు అనంతరం మృత దేహాన్ని బంధువులకు అప్పగించారు.

395 కొత్త పింఛన్లు మంజూరు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పురపాలక సంఘం పరిధిలో వైఎస్సార్ పెన్షన్ కానుక కింద కొత్తగా 395 మంది లబ్దిదారులకు పింఛన్లు మంజూరయ్యాయి. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఈ పింఛన్ సౌకర్యం కల్పించినట్లు అధికారులు వెల్లడించారు. కొత్తగా మంజూరైన వీటిని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజుల్లా, మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి చేతుల మీదుగా శుక్రవారం లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో పౌరసరఫరాశాఖ డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

భారతీయుల మనసు వెన్నలాంటిది

విశాలాంధ్ర-అట్లూరు : భారతీయులది వెన్నలా కరిగే మనస్సు అని ప్రేమ, అభిమానం గల వారని కువైట్ దేశస్థుడైన అహ్మద్ అల్ అజ్మీ అన్నారు. శుక్రవారం అట్లూరు మండలంలోని కొండూరు కోటపాడుకాలనీ కువైట్ ఎన్‌ఆర్‌ఐ దున్నూతల బాలకృష్ణారెడ్డి సోదరుడు రాజగోపాల్‌రెడ్డిల చిన్నకుమార్తె వివాహం కడపలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవానికి అహ్మద్ అల్ అజ్మీ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి రిసెప్షన్ కార్యక్రమానికి బద్వేల్-కడప ప్రధాన రహదారి ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద నుండి కొండూరు గ్రామం వరకు 2కిమీ ర్యాలీతో పాటు డీజే, బ్యాండుమేళాలతో ఘనంగా పల్లెం నరసారెడ్డి, ఎన్‌ఆర్‌ఐ రాజగోపాల్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దారి పొడవునా మహిళలు, ప్రజలు, అభిమానులు, వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జునరెడ్డి, మాధవరెడ్డి, పోతిరెడ్డి రెడ్డయ్య, ప్రభాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, గజ్జెలనరసారెడ్డి, విందును ఆరగించారు.

ఓపీఎస్ విధానాన్ని పునరుద్దరించాలని వినతి

విశాలాంధ్ర -కడప : ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం స్థానములో కాంట్రిబ్యూటరి పెన్షన్ విధానం ప్రవేశ పెట్టిన సెప్టెంబర్ 1వ తారీఖును ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వ ఉద్యోగుల సంఘం ప్రతి సంవత్సరం పెన్షన్ విద్రోహ దినంగా, చీకటి దినంగానూ, ఒక ఉద్యోగి తన సామాజిక భద్రతను, కుటుంబ భద్రతను మరియు ఆర్థిక భద్రతను కోల్పోయిన దినముగా భావించుచూ ప్రజా స్వామ్య బద్ధమైన రీతిలో మా యొక్క ఆకాంక్షను తెలియచేయుచున్నాము. ఇందులో భాగంగానే పెన్షన్ అనేది "హక్కు" గా భావించి ప్రత్యామ్నాయ పద్ధతులైన జి.పి.ఎస్. విధానం లాంటి విధానాలను తీసుకొని రారాదని, కేవలం సి.పి.ఎస్. విధానాన్ని రద్దుపరచి, ఇచ్చిన హామీ మేరకు ఓ.పి.ఎస్. విధానాన్ని పునరుద్ధరించి దాదాపు నాలుగున్నర లక్షల ఉద్యోగుల జీవితాలలో వెలుగును నింపాలని కోరుతూ కడప జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రమేష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరుకి వివతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, జిల్లా ట్రెజరర్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు వెంకట సుబ్బయ్య, రాధాకృష్ణ రెడ్డి, మరియా కుమారి, కడప తాలూకా అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్, రామకృష్ణ రెడ్డి, రామాంజుల రెడ్డి పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతి అర్హుడికి పెన్షన్ ఇంటి వద్దనే అందిస్తున్నా మని వైయస్సార్సీపి నాయకులు జరుగు రాజశేఖర్ రెడ్డి అన్నా రు. శుక్రవారం నగరంలోని ఒకటవ డివిజన్లో పాత కడప సచివాలయం నందు నూతన పెన్షన్ దారులకు పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా జరుగు రాజశేఖర్ రెడ్డి మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవాడి కుటుంబంలో ఆనందాన్ని చూడాలని ఉద్దేశంతో నవరత్నాల ద్వారా సంక్షేమ ఫలాలు నేరుగా వారి ఇంటికే అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ ఒకపక్క సంక్షేమాన్ని ఇంకోపక్క అభివృద్ధిని చేస్తూ ముందుకెళుతున్నారని కొనియాడారు. గత ప్రభుత్వంలో 1వ డివిజన్లో 570 పెన్షన్లు ఉండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు ఒకటవ డివిజన్లో సుమారు 929 ఇస్తున్న ఘనత వైయస్సార్ ప్రభుత్వమేనని కొనియాడారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ చెన్నయ్య , కన్వీనర్లు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రైతాంగ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : రైతుల కోర్కె దినం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో రైతు సంఘం పతాకాన్ని జిల్లా రైతు సంఘం గౌరవాధ్యక్షులు గాలి చంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో తగినంత వర్షపాతం లేక రైతులు పంటలు సాగు చేయడం నిలిపివేశారని మరో ప్రక్క కేసీ కెనాల్ నీళ్లు కూడా రైతాంగానికి అందే పరిస్థితి లేకపోవడం అత్యంత బాధాకరమన్నారు. రైతులకు అవసరమైన ఈ విత్తనాలు ఎరువులు పురుగుమందులు 90% సబ్సిడీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాటు ధరల కోసం డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. మరో పక్క బ్రహ్మం సాగరు గండికోట ఎద్దుల ఈశ్వర్ రెడ్డి జలాశయంలో నీళ్లు ఉన్నప్పటికీ పంట కాలువ లేకపోవడంతో రైతులకు ఉపయోగపడటం లేదన్నారు. తక్షణం పంటకాలను నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంవి సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు బాలచంద్రయ్య, ఏఐటియుసి నాయకులు బాదుల్లా, ఏఐవైఎఫ్ నాయకులు మైనుద్దీన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు మునయ్య, రైతు సంఘం కార్యకర్తలు కొండయ్య, గురవయ్య, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

సోమిరెడ్డిపల్లెలో డ్రైనేజి కాలువలు ఏర్పాటుచేయాలి

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లె గ్రామంలో రోడ్లపై మురికినీరంతా వస్తూ ప్రజలు తీవ్రస్థాయిలో ఇబ్బందులు పడుతూ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన అధికారులు మాత్రం సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని తెలియజేయడం జరుగుతుందని, గతంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అధికారులు గ్రామాలలో పర్యటించడంతో సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారని ఆయన సమస్యలను పరిష్కరించేవిధంగా చూడాలని ఎమ్మెల్యే అధికారులకు తెలపడంతో అధికారులు మాత్రం పరిష్కరిస్తామని చెబుతున్నారే కానీ పరిష్కరించడం లేదని గ్రామాలలో మాత్రం మురికినీరు రోడ్లపైకి వస్తుందని, విశపురుగులు, దోమలతో ఇబ్బందులు పడుతున్నారని పిల్లలు కూడ అనారోగ్యం పాలవుతున్నారని, డ్రైనేజి కాలువలనుఏర్పాటుచేయాలని గ్రామస్థులు అధికారులకు తెలపడంతో స్థానిక సర్పంచ్ రామయ్య పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్ రావు, దస్తగిరితో కలిసి మురికి కాలువలను పరిశీలించారు. కాలువలు పరిష్కరించేవిధంగా చూస్తామని వారికి తెలియజేశారు. అదేవిధంగా గ్రామస్థులు నీటి సమస్యలు గ్రామాలలో కూడ ఉన్నాయని తెలుగుగంగ నీరు కొద్దిసేపు మాత్రమే వస్తున్నాయని కూలీ నాలీ చేసుకొనేవారని నీటి సమస్య ఇబ్బందిగా ఉందని, అదనంగా బోర్ వేసి నీటి కనెక్షన్ ఇవ్వాలని సోమిరెడ్డిపల్లె ఎస్సీ కాలనీవాసులు వారి దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా ట్యాంకులు కూడ శుభ్రంగా లేకపోవడంతో మట్టితో పాటు సన్న పురుగులు బయటపడుతున్నాయని ట్యాంకులను శుభ్రం చేయాలని గ్రామస్థులు తెలిపారు. సమస్యలు పరిష్కరించేందుకు చూస్తామని గ్రామస్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ జోగయ్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు వాసుల భాగ్యం 'శివతాండవం'

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: శివతాండవ కావ్యరచన పుట్టపర్తి శివాలయంలో రచించబడడం ప్రొద్దుటూరు వాసుల అదృష్టం అని శివాలయం చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని శివాలయం సమీపంలోని పుట్టపర్తి నారాయణాచార్యుల విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ సాహిత్యలోకంలో శిఖరాయ మానుడైన ఆయన అన్ని కావ్యాలు రాసిన శివతాండవానికి వచ్చిన పేరు మరే కావ్యానికి రాలేదని, శివాలయం ప్రొద్దుటూరు చేసుకున్న మహాభాగ్యమని అన్నారు. పుట్టపర్తి సాహితీపీఠం కార్యదర్శి జింకా సుబ్ర మణ్యం మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞశాలి అయిన పుట్టపర్తి నారాయణాచార్యుల పేరుతో ఆయన జ్ఞాపకార్థం తపాలా బిళ్ల విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వంకధార వీరభద్రయ్య, సాధుగోపాలకృష్ణ, కొత్తపల్లి సీను, డా.తవ్వా సురేష్, కాశీవారపు వెంకటసుబ్బయ్య, చంద్రశేఖర్, ప్రభుకుమార్ పాల్గొన్నారు.

వైవీయూ అభివృద్ధికి కృషి

ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ డా.వై.ప్రమోద

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం పాలక మండలి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని ప్రముఖ గైనకాలజిస్ట్, ఐవిఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ వై.ప్రమోద అన్నారు. శుక్రవారం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న సురక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో వైవియు పాలకమండలి సభ్యులుగా నియమితులై, ప్రమాణ స్వీకారం చేసిన డా.ప్రమోదకు పలువురు పుర ప్రముఖులు, వైద్యులు, సురక్ష హాస్పిటల్, మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. పూల మాలలు వేసి, పూల బొకేలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో యోగి వేమన విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులుగా అవకాశం కల్పించిన సిఎం జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, వైవియు వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్లు, ఇతర పాలక మండలి సభ్యులతో కలిసి వర్సిటీ అభ్యున్నతికి పాటుపడతానని చెప్పారు. పేద విద్యార్థులకు వర్సిటీ విద్యను మరింత చేరువ చేసేందుకు ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సురక్ష సూపర్ స్పెషాలిటీ ఛైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి, హాస్పిటల్ పరిపాలనాధికారి వనజ, ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర- పులివెందుల: ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన కలిగి ఉండాల ని ప్రధానోపాధ్యాయు రాలు ఉమా మహేశ్వరమ్మ అన్నా రు. సింహాద్రిపురం లో శుక్రవారం నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని స్నేహితఅమృతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మరణాల సంఖ్య ఎక్కువగా ఉందని నేరతదాతల సంఖ్య తక్కువగా ఉందన్నారు. ఉపాధ్యాయురాలు శైలశ్రీ మాట్లాడుతూ వేలాది మంది అంధత్వంతో బాధపడుతున్నారని, మరణం తర్వాత కూడా ఈ లోకాన్ని చూసే భాగ్యం మనిషికి దేవుడిచ్చిన గొప్పవరమన్నారు. నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసిఓయే ఈ నేత్రదాన కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం ఒక ససంప్రదాయంగా అలవరచు కోవాలని కోరారు. ఎవరైనా మరణించిన సమయంలో 9966509364 అలాగే 7093204537 నంబర్లను సంప్రదించాల్సిందిగా రాజు కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుబ్బారెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఎంఐఎస్ కో ఆర్డినేటరు అరవింద్, నేత్రనిధి టెక్నీషియన్ హరీష్, సేవా సమితి పట్టణ అధ్యక్షుడు రఫి, సభ్యులు పాల్గొన్నారు.

2047 నాటికి ప్రతి భారతీయుడికి ఎల్ఐసి పాలసీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రతి భారతీయుడికి ఒక ఎల్ఐసి పాలసీ అందించే లక్ష్యంతో పని చేస్తున్నామని, 13 లక్షల మంది ఏజెంట్లు, 98 వేల మంది సిబ్బంది ఎల్ఐసి 67వ వార్షికోత్సవం సందర్భంగా ఈ కర్తవ్యంలో పునరంకితులం అవుతున్నామని ఎల్ఐసి కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.గిరిధర్ కడప డివిజనల్ కార్యాలయ ఆవరణలో బీమా వారోత్సవాలను ప్రారంభిస్తూ తెలిపారు. దేశవ్యాప్తంగా ఎల్ఐసి 36 కోట్ల వ్యక్తిగత, సామూహిక పాలసీదారులకు సేవలందిస్తోందని అన్నారు. 23 సంవత్సరాలుగా తీవ్రమైన ప్రైవేటు పోటీ వున్నా, దేశ ప్రజల చెరగని విశ్వాసం కారణంగా 72% వాటాతో ఇన్సూరెన్స్ వ్యాపారంలో ఎల్ఐసి మార్కెట్ లీడర్ గా కొనసాగుతోందని అన్నారు. భారతదేశాన్ని, జీవిత బీమా సంస్థను వేరువేరుగా చూడలేమని, మార్చి 31 2023 నాటికి దేశ అభివృద్ధి కోసం 43,97,205 కోట్ల రూపాయల నిధులు అందించిందని అన్నారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ మేనేజర్ శ్యామ్ సుందర్ రావు మాట్లాడుతూ, సెప్టెంబర్ 1న ప్రారంభమయ్యే బీమా వారోత్సవాలు 7న ముగుస్తాయన్నారు. ఈ సందర్భంగా చేపడుతున్న బీమా చైతన్యాన్ని, పర్యావరణ చైతన్యాన్ని పెంచే ర్యాలీ, ఇతర కార్యక్రమాలను, సేవా కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో మేనేజర్లు సత్య శ్రీనివాస్, సత్య ప్రసాద్, ఆనందరావు, సిబ్బంది సంఘాల ప్రతినిధులు యల్లారెడ్డి, సంజయ్, రఘునాథరెడ్డి, సుధీకర్, రెడ్డి భాస్కర్, జయ భారత రెడ్డి, అధికారులు లక్ష్మీనారాయణ రెడ్డి, రమేష్ బాబు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా క్షుణ్ణంగా పరిశీలించాలి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఆదేశానుసారం, కమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ గౌసుముద్దిన్ ఆధ్వర్యంలో స్థానిక మండల నాయకులు తో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గౌస్ మదిన్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రతిదీ పరిశీలించాలి జాబితాలో ఏవేవి లోటుపాట్లు ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు కమిటీల ద్వారా తెలియపరచాలని తెలిపారు. (ఓటర్ వెరిఫికేషన్) తెలుగుదేశం నిర్వహించిన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం విధివిధానాలు, ప్రజలలోకి ఎలా తీసుకు వెళ్ళాలి, అలాగే మన పార్టీ బూత్ , యూనిట్ మరియు క్లస్టర్ ఇంఛార్జిలు టెక్నాలజీ ఉపయోగిం చి ఎలా ముందుకు తీసుకువెళ్ళాలి తెలియజేశారు. ఈకార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నాయకులు కమలాపురం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రాఘవరెడ్డి, కడప జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా, జిల్లా బీసీ ఉపాధ్యక్షులు శంకర్ యాదవ్, మండల రైతు అధ్యక్షులు రవీంద్రా రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు సుబ్బారెడ్డి, ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, రమణా రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి, శేషా రెడ్డి పాల్గొన్నారు.

అతి తక్కువ సమయంలో పంట రుణాలు మంజూరు

విశాలాంధ్ర-సిద్దవటం : రైతుల సంక్షేమ కొరకు అతి తక్కువ సమయంలో పంట రుణాలు మంజూరు చేస్తున్నట్లు బ్యాంకు మేనేజర్ శుచిత్ర తెలిపారు. సిద్దవటం మండలంలోని రాజంపేట గ్రామం ఎస్సీ కాలనీలో డీసీసీ బ్యాంక్ వారు కొత్తగా ప్రారంభించిన వారం వారం ఒక గ్రామంలో భాగంగా సిద్దవటం బ్యాంక్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహ రుణాలు, మహిళలకు డ్వాక్రా రుణాలు, చిరు వ్యాపారులకు రుణాలు, పాడి పరిశ్రమల కొరకు, ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్, విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్స్ ఇస్తున్నామన్నారు. అన్ని కమర్షియల్ బ్యాంక్స్ ధీటుగా డిపోసిట్స్ పైన అత్యధిక వడ్డీ రేటు ఇవ్వడం జరుగుతుందని అతి తక్కువ డిపాసిట్ పైన కొత్త లాకర్ సదుపాయం కూడా కల్పిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ రాజశేఖర్, సొసైటీ సీఈఓ సుకుర్ బాషా , తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ వర్ధంతికి ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో శనివారం నిర్వహించనున్న దివంగతనేత, ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వైసీపీ నాయకులు వెల్లడించారు. ఆ మేరకు మాద్యమిక ప్రసారాల ద్వారా జయంతి వేడుకల వివరాలను తెలియజేశారు. ఆ వివరాలిలావున్నాయి. వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా ఉదయం 8గంటలకు పాత బస్టాండు వైఎస్సార్-అంబేద్కర్ సర్కిల్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తామన్నారు. అలాగే రింగ్‌రోడ్డు చుట్టూ ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు కూడా నివాళులు అర్పిస్తామన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, వైసీపీ వైద్యుల అసోయేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వైఎస్ అభిషేక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పౌరసరఫరాల రాష్ట్ర డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టరు అంబకపల్లె నారాయణస్వామి, గృహనిర్మాణసంస్థ డైరెక్టర్ శైలజ, ఆలయాల కమిటీ చైర్మన్లు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమానికి కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వైసీపీ కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తిచేశారు.

వినికిడి యంత్రాల పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్‌బి అంజద్ భాష అన్నారు. శుక్రవారం స్థానిక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలకు ఏ ఆరోగ్య సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామన్నారు. కడప నగరం రామరాజు పల్లి కి చెందిన షేక్ బీబీజాన్, సగిలి మేరమ్మ, షేక్ జీవలి, షేక్ మబూ షరీఫ్, అమ్మనమ్మలు తమకు వినికిడి యంత్రాలు అవసరమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రిని ఆశ్రయించగా ఆయన వెంటనే స్పందించి వారికి వినికిడి యంత్రాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్బి అంజాద్ బాషా చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, నారపరెడ్డి సుబ్బారెడ్డి, రిజ్వాన్, శివా రెడ్డి, రాజా, శ్రీరాములు లబ్ధిదారులు పాల్గొన్నారు.

కొత్త రిజిస్ట్రేషన్ విధానంతో మోసాలు, నష్టాలే ఎక్కువ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కొత్త రిజిస్ట్రేషన్ విధానం వల్ల ఎంతోమంది వారి యొక్క జీవనోపాధిని కోల్పోతారని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెన్నపూస మధు రెడ్డి అన్నారు. శుక్రవారం వారం ఆయన విలేకరులతో మాట్లాడారు. హక్కుదారుని యొక్క సంతకం లేకుండానే వేలిముద్ర లేకుండానే ఆధార్ నెంబర్తో ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేస్తే మోసాలు ఎక్కువ జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరిగి పోయిన ఈ సమయంలో పట్టాదారుని యొక్క సంతకం లేకుం డానే రిజిస్ట్రేషన్ ప్రాసెస్ పూర్తి చేసే విధానాన్ని గవర్నమెంట్ తీసుకురావడం వల్ల లబ్ధిదారులు మోసపోయే అవకాశాలే ఎక్కువ గా ఉన్నాయని విమర్శిం చారు. గవర్నమెంట్ కొత్త రిజిస్ట్రేషన్ పద్ధతి వలన ఎంతో మంది డాక్యుమెంట్ రైటర్లు మరి ఎంతో మంది ప్రత్యక్షంగా పరోక్షంగా నష్టపోతారని ఆయన అన్నారు. వైసీపి నాయకు లు రాష్ట్ర వ్యాప్తంగా భూకబ్జాల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ సమయం లో ఇలాంటి చట్టాలు తీసుకురావడం వారికి లబ్ధి చేకూర్చడానికి అని అనుమానం వ్యక్తం చేశారు.

విద్యుత్ కోతలతో అల్లాడుతున్న ప్రజలు: సీపీఐ

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : గత కొద్ది రోజుల నుండి విద్యుత్ చార్జీలు 8 సార్లు పెంచడం, ఎప్పు డు కరెంట్ వస్తుందో, ఎప్పుడు పోతుందో ఒక్క అధికారి కూడా ప్రజలకు సమాధానం చెప్పాలని దౌర్భాగ్య స్థితిలో ఉన్నారని సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, కార్యవర్గ సభ్యులు కేశవ, సుబ్బారెడ్డి లు విద్యుత్ ఏడి విజయ్ కుమార్ రెడ్డికి సీపీఐ నాయకులు వినతిపత్రం అందిం చారు. ఈ సందర్భంగా సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో పోరు మామిళ్ల పూర్వం పట్టణంలోని విద్యుత్ ఏడికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఏడీలకు , ఏఈలకు ఏ ఒక్క అధికారిని అడిగినా కరెంటు కోతలు గురించి స్పష్టమైన ప్రకటన చేయలేని స్థితిలో విద్యుత్ శాఖ ఉందని విమర్శించారు. అనంతరం విద్యుత్ ఏడి విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు చాలా తక్కువ కావడం వల్ల విద్యుత్ అంతరాయాలు ఎక్కువయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నివేదిక తీసుకొని ప్రజలకు స్పష్టమైన ప్రకటన చేస్తామని వారన్నారు.

ఘనంగా పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సీనియర్ ఆడిటర్, ప్రముఖ సంఘ సేవకులు, హిందూపూర్ పార్లమెంట్ మాజీ ఇంచార్జీ లయన్ పి. ఖాసిం ఖాన్ కుమారుడు పఠాన్ లయన్ మన్సూర్ అలీ ఖాన్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని పలువురు అభిమానులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మన్సూర్ అలీ ఖాన్ పలు అనాథ శరణాలయాలలో పండ్ల పంపిణీ, భోజనం ప్యాకెట్లు, హరీమ్స్ లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నగర ప్రముఖులు మాట్లాడుతూ నిస్వార్థ సేవను కొనసాగిస్తూ పలువురే మనలను పొందిన మన్సూర్ అలీ ఖాన్ భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జమీల్, తాహిరు, తారిక్, జియావుద్దీన్, తన్వీర్, ప్రముఖులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

జిల్లాకే తలమానికంగా శిల్పారామం నిర్మాణం: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లాకు కలికితురాయిగా బండపల్లి వద్ద శిల్పారామం నిర్మాణం చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. శుక్రవారం మండలంలోని బండపల్లి పంచాయతీ ఐడిస్ హెూటల్కు ఎదురుగా జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న 13.90 ఎకరాలలో మొదటి విడత ఒక కోటి 90 లక్షల నిధులతో చేపట్టిన శిల్పారామం అభివృద్ధి పనులకు సంబంధించి కలెక్టర్ గిరీషా పిఎస్, ప్రభుత్వ విప్ శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, జేసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాషలు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని హంగులతో అద్భుతంగా కనువిందు చేసేలా బండపల్లి పరిసరాల్లో సుమారు 13.90 ఎకరాలలో ఈ శిల్పారామం నిర్మాణం అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. మొదటి దశలో ఒక కోటి 90 లక్షల నిధులతో మట్టి చదును, కంపచెట్ల తొలగింపు, భవన నిర్మాణం, వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. రాయచోటి పట్టణ వాసులకు పల్లె వాతావరణాన్ని అందించడంతోపాటు విలాస వంతమైన సౌకుర్యాలను

కల్పిం చేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. సకల కళా శిల్పాల సమాహారంగా బండపల్లి శిల్పారామం తీర్చిదిద్దాలని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈ భూమి పూజలో మార్కె ట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, వందాడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి మాస న వెంకటరమణ, పెంచల్ రెడ్డి చెన్నారెడ్డి, సుదర్శన్ రెడ్డి , జనార్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, బేపారి మహమ్మద్ ఖాన్, పోలు సుబ్బారెడ్డి, ఆంజనేయులు, తాసిల్దార్ అరవింద కిషోర్, ఆర్ ఐ రవికుమార్ పాల్గొన్నారు

మాతమ్మ ఆలయానికి లక్ష విరాళం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం పుల్లంపేట మండలంలోని వల్లూరుపల్లి అరుంధతివాడ లోని మాతమ్మ ఆలయ నిర్మాణానికి శుక్రవారం ఆలయాల దాత పేదల పాలిటి పెన్నిధి ముక్కారూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత రథసారథి ముక్కారూపానందరెడ్డి లక్ష రూపాయల చెక్ ను ఆలయ నిర్వాహకుల గ్రామపెద్దల చేతికి అందజేసి భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమం లో బత్తిన వేణుగోపాల్ రెడ్డి, ఓబులవారిపల్లి మాజీ మండల అధ్యక్షులు తమెదపాటి తిరుపాలు మినుకు నరసింహులు, రాజశేఖర్, ప్రసాద్, పెంచలయ్య, వినోద్ కుమార్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆక్రమణ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

విశాలాంధ్ర-గాలివీడు: ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలంలో శుక్రవారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు తాహసీల్దార్ దైవాదీనం తెలిపారు. మండలంలోని గాలివీడు గ్రామపరిధి లోని బుట్టిగారిపల్లె వద్ద సర్వే నంబర్ 1465-ఎ లో గల ప్రభుత్వ గయ్యాలు భూమిని కొందరు ఆక్రమించే ప్రయత్నంలో భాగంగా జేసీబీ యంత్రాలతో చదును చేశారు. ఇదే క్రమంలో కొందరు స్థానికులు ఫిర్యాదు చేయడంతో పాటు వార్తా పత్రికల్లో వరుస కథనాలు రావడంతో కదిలిన రెవెన్యూ అధికారులు నివారణ చర్యలు చేపట్టారు. అందులో భాగంగా నల్ల గుట్టలో ఆక్రమణలకు పాల్పడకుండా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు. కార్యక్ర మంలో ఆర్.ఐ బాలాజీ,రెవెన్యూ పాల్గొన్నారు.

భద్రకాళీ అమ్మవారికి రాహుకాల పూజలు

విశాలాంధ్ర-రాయచోటి: శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నందు శ్రీ భద్రకాళీ అమ్మవారికి రాహు కాల పూజలు నిర్వహించారు. అలాగే పూజలో పాల్గొన్న భక్తులందరికి అర్చకులు శంకరయ్య స్వామి తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఆలయ చైర్మెన్ పోలంరెడ్డి విజయ, ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.వి.రమణారెడ్డి,తెలియజేశారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-రాయచోటి: శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు ప్రతి రోజు నిత్యాన్నదానం జరుగుతున్నది. భక్తులం దరు అన్న ప్రసాదం స్వీకరించవలెనని ఆలయ చైర్మన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డివి రమణారెడ్డి తెలియజేశారు. ఈ అవకాశాన్ని కర్నాటక భక్తులతో పాటు స్థానిక భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

పోషకాహారం.. తల్లీబిడ్డలు భద్రం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : తల్లీబిడ్డల ఆరోగ్యానికి పోషకాహారం శ్రీరామరక్షగా కాపాడుతుందని వైద్య వైద్య సిబ్బంది ఎంపిహెచ్ఓ మణి, అంగన్వాడి కార్యకర్త అయిషా శుక్రవారం చింతకుంట వాండ్లపల్లి అంగన్వాడి కేంద్రంలో జాతీయ పోషక వారోత్సవాలలో భాగంగా తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషకాహార లోపంతో ఏటా తల్లీబిడ్డల మరణాలు సంభవిస్తున్నాయి. దీనిని అధిగమించడంతో పాటు పోషకాహారంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు ఐడీసీఎస్, వైద్యారోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏటా సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జాతీయ పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని పోషక విలువలు గల సమతుల ఆహారాన్ని అందించాలన్నారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహార అవశ్యకతను వివరించారు. తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు గల ఆహార పదార్థాలను ఎలా తయారు చేసుకోవచ్చని వైద్య సిబ్బంది ఐసీడీఎస్ అధికారులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం అంగన్వాడి విద్యార్థులు తల్లిదండ్రులు, వైద్య సిబ్బంది, సహాయకురాలు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌పై అవగాహనా ర్యాలీ

విశాలాంధ్ర- నందలూరు :: ఈ నెల 9వ తేదేన జరుగబోవు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంపై అవగా హనకై జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్ కె.లతా ఆధ్వర్యంలో మోటారు వాహన ర్యాలీని శుక్రవారం చేపట్టడం జరిగింది. స్థానిక జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నుండి బస్టాండు కూడలి వరకు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది చేత ఈ ర్యాలిని నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాజీ దగ్గ కేసులు, క్రిమినల్ కేసులను జాతీయ లోక అదాలత్ నందు కక్షిదారులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

కొత్రాల దళితవాడకు దారి సౌకర్యం కల్పించాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండలం దుద్యాల గ్రామ పరిధిలోని కోత్రాల హరిజనవాడ దళితులకు దారి సౌకర్యం కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు శుక్రవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ఎదుట మోకాళ్లపై నిలబడి మా ఊరికి దారి సౌకర్యం కల్పించండి మహాప్రభువు అని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 76 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ఈ దళితులను మనుషులుగా గుర్తించి కనీస సౌకర్యాలు కల్పించడంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల అనేకమంది నిండు ప్రాణాలను సైతం పోగొట్టుకున్నారని తెలిపారు. పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన దళితుల బ్రతుకులు మాత్రం మారలేదన్నారు. ఇప్పటికే 45 కుటుంబాలకు కూడా నివసిస్తున్న కనీసం వికలాంగులు వృద్ధులు చిన్నపిల్లలు సైతం స్కూల్ కి వెళ్లకుండా అత్యవసర పరిస్థితులలో ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఒక భయాందోళన పరిస్థితి నెలకొన్నాయన్నారు. జిల్లా కలెక్టర్ స్థానిక శాసనసభ్యులు ఈ దళితవాడ పై చొరవ చూపి తక్షణం దారి నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు సహాయ కార్యదర్శి పి మహేష్, నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాల్ల శ్రీనివాసులు ,పట్టణ నాయకులు పుల్లయ్య , శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీడిపి నాయకులతో కిటకిటలాడిన పోలీస్ స్టేషన్

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: కురబలకోట మండలం అంగళ్లు అల్లర్లకు సంబంధించి టీడీపీ అధినేత చంద్రబాబు సహా 20 మంది నాయకులపై ముదివేడు పోలీసులు హత్యాయత్నం కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో హైకోర్టు ఇటీవల చంద్రబాబు, మాజీ మంత్రి దేవినేని ఉమా, జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, చంద్రగిరి ఇన్చార్జి పులివర్తి నానీలకు కండీషన్ బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్ కు సంబంధించి సాక్షాదారాలను ప్రవేశపెట్టేందుకు శుక్రవారం కిషోర్ కుమార్ రెడ్డి, పులివర్తి నానీలు తమ అనుచరులతో కలసి మదనపల్లె రూరల్ సర్కిల్ కార్యాలయానికి హాజరయ్యారు. సీఐ శివాంజనేయులు సమక్షంలో సాక్షాదారాలను ప్రవేశపెట్టి రిజిస్టర్ లో సంతకాలు చేశారు. విషయం తెలుసుకున్న నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో సర్కిల్ కార్యాలయం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

విశాలాంధ్ర రైల్వేకోడూరు: ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు స్వగ్రామమైన రెడ్డివారిపల్లి నుండి త్రిమూర్తి నగర్ వరకు ఎండిఎఫ్ నిధులు 35 లక్షల రూపాయలతో 650 మీటర్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు భూమి పూజ చేశారు. పంచాయితీ రాజ్ డిఇఇ తిప్పన బాలనరసింహులు, ఇంచార్జ్ జెఇ మల్లికార్జున, ఉప సర్పంచ్ తోట శివసాయి, పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, సర్పంచ్ శ్రీరాం వినోద్, ఎంపిటిసి జనార్ధన్ రాజు, తొండం రాజేంద్ర, కొరముట్ల చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రమేష్ బాబు పాల్గొన్నారు.

గద్దరన్న సంస్మరణ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పీలేరు: ఈనెల 3 న పుంగనూరు లోని అంబేద్కర్ భవనం నందు జరిగే ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభను జయప్రదం చేయాలని భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు నేడు బాస్ కార్యాలయం నందు బాస్ నాయకులతో కలిసి సంస్మరణ కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం పాలకుంట శ్రీనివాసులు పాత్రికేయులతో మాట్లాడుతూ బాస్ వ్యవస్థాపక అధ్యక్షులు పిటిఎం శివప్రసాద్ అధ్యక్షతన జరుగు ప్రజా యుద్ధనౌక గద్దరన్న సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా చిత్తూరు పార్లమెంట్ సభ్యులు గౌరవ ఎన్ రెడ్డప్ప గా హాజరవుతారని వీరితోపాటు రాష్ట్రస్థాయిలో ఉద్యమాలు చేసిన పలు ప్రజా సంఘ నాయకులు హాజరవుతారని కావున గద్దర్ అన్న అభిమానులు, అంబేద్కర్ వాదులు పాల్గొని గద్దర్ అన్న కి ఘన నివాళులర్పించి జయప్రదం చేయవలసిందిగా వీరు కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన సీనియర్ నాయకులు ముల్లంగి కృష్ణయ్య, నాయకులు ఎర్రబల్లి మల్లికార్జున, పల్లెపాగు హరినాధ, ముల్లంగి గురవయ్య, సవరం చంద్రయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్‌లు

విశాలాంధ్ర-నందలూరు :: అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీలో మూడు సచివాలయాల పరిధిలో దాదాపు 24 నూతన పెన్షన్లు మంజూరయ్యాయి . వికలాంగ వితంతు వృద్ధాప్య ఒంటరి మహిళల పింఛన్లను లబ్ధిదారులకు సర్పంచ్ జంబు సూర్యనారాయణ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు అందని వారు తమ దృష్టికి తీసుకురావాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ , అధికారులు, వాలంటీర్లు వార్డు సభ్యురాలు ఎముక లక్ష్మీదేవి వైకాపా నాయకులు ఆకేపాటిరమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాపు కళ్యాణ మండపానికి స్థలం కేటాయింపుపై హర్షం

విశాలాంధ్ర-మదనపల్లి: బస్సుని కొండ గ్రామపంచాయతీ సర్వే నెంబర్ 174/3.లో 1.83 ఎకరాల స్థలాన్ని కాపుల అభివృద్ధి కొరకు కేటాయిం చడం సంతోషదాయకమని కాపు సంఘం అధ్యక్షులు బిపిఎల్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు నెలల క్రితం రాష్ట్ర మంత్రివర్యు లు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్లమెంట్ సభ్యులు వెంకటరెడ్డి మిథున్ రెడ్డి, శాసనసభ్యులు నవాజ్ బాష, కాపు కార్పొరేషన్ చైర్మన్ శేషు దృష్టికి కాపు అభివృద్ధికి స్థలం కేటాయించాలని విన్నవించుకోవడంతో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి ఎమ్మెల్యే నవాజ్ భాష కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి కాపుల అభివృద్ధి జరగాలంటే స్థలం అవసరమని భావించి జీవో జారీ చేయించడం చాలా సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ స్థలంలో కాపు కళ్యాణ మండపాన్ని నిర్మిస్తా మని ప్రకటించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు మోహన్, జింక చలపతి పాల్గొన్నారు.

ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -మదనపల్లి: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినం శనివారం కావడంతో ఒకరోజు ముందే మదనపల్లి బర్మా వీధిలోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి చేతులమీదుగా నూతన వస్త్రాలను పిల్లలకు అందజేశారు. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు శ్రీ ఎంపి ఆనందన్ మాట్లాడుతూ మా సంస్థకు ఎప్పుడు అండగా నిలబడుతున్నటువంటి గంగారపు రాందాస్ చౌదరి, జనసేన పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి, మరియు ముత్తు ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, చిన్నారులు వృద్ధులు పాల్గొన్నారు.

డాక్టర్ పట్టా అందుకున్న రీజెన్సీ నలంద కళాశాల రాజంపేట వాసి అనుపమ

విశాలాంధ్ర - రాజంపేట: తమిళనాడు రాష్ట్ర గవర్నర్చే అన్నమయ్య జిల్లా రీజెన్సీ నలంద కళాశాల, రాజంపేట అన్నమయ్య జిల్లాకు చెందిన ముదాం అనుపమ గురువారం సాయంత్రం కొడైకెనాల్ లో ఉన్న మదర్ తెరిసా యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో యునివర్సిటీ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించి డాక్టరేట్ పట్టా అందుకోవడం హర్షణీయమని రీజెన్సీ నలంద విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి ఎస్ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీలో డైటిషియన్ అండ్ న్యూట్రిషన్ ఐదు సంవత్సరాల పీజీ కోర్సును పూర్తి చేసి డాక్టర్ పట్టా అందుకోవడం జరిగిందన్నారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు దృష్టి సాధించాలని మన శరీరానికి కావలసిన డైట్ ఏది శక్తిని ఇస్తుందో ఎంత మోతాదులో తీసుకోవాలో అందరూ ఆరోగ్యంగా ఉండేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. అనుపమ తండ్రి ముదాం రామచంద్రయ్య రాజంపేట లో సీనియర్ పాత్రికేయుడు గా ఇప్పటి పనిచేస్తున్నాడు. తల్లి పార్వతి గృహిణిగా ఉంటూ అనుపమకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చింది . అనుపమ ఇంతటి విజయాన్ని సొంతం చేసుకోవడానికి ముఖ్య కారకుడైన రీజెన్సీ నలంద విద్యాసంస్థల అధినేత డా.జి.యన్ నాయుడు గారికి తల్లితండ్రులు మరియు డాక్టర్ అనుపమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సి.ఎ.ఓ.జి.చందు, కళాశాల ప్రిన్సిపాల్ బి. వి. నరసయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. మురళి మోహన్ పాల్గొన్నారు .

అన్నమయ్య జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా రాష్ట్రంలోనూ సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి రూ? 10 వేల సాయం అందించాలని, రెండెకరాలు లోపు సాగుచేస్తున్న రైతు, కౌలురైతులకు రూ? 20 వేలు సాయం. ఇవ్వాలని, అన్నమయ్య జిల్లాను తక్షణమే కరవు జిల్లాగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు శుక్రవారం రైతుల డిమాండ్స్ డే సందర్భంగా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి ముందు రైతు సంఘం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా ఏపీలో ప్రతి రైతుపై రూ? 2.45 లక్షల రుణభారం పడిందన్నారు. ఆత్మహత్యల్లో మన రాష్ట్రం మూడో స్థానంలో ఉందని, అందులో అత్యధికులు పేద, కౌలు రైతులేనన్నారు. పంటల మద్దతు ధరలు అశాస్త్రీయంగా ఉన్నాయని, కనీస మద్దతు ధరకు కూడా రైతులు తమ ఉత్పత్తులు అమ్ముకోలేక పాతున్నారని వివరించారు. డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులను ప్రభుత్వం అటకెక్కించిందన్నారు. రైతుసంఘాలు కోరుతున్నట్లు మద్దతు ధరల కోసం గ్యారెంటీ చట్టం తీసుకురాడానికి పాలకులు సిద్ధంగా లేరని, మోడీ సర్కార్ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తోందని ఆయన తూర్పారబట్టారు. 2022 నాటికి రైతులు ఆదాయం రెట్టింపు వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు. దేశానికి ఆహారం అందిస్తున్న రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పించుకుంటున్నాయని ఆరోపించారు. రైతు, కౌలురైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కేరళ తరహా రుణ ఉపశమన చట్టం తీసుకురావాలన్నారు. పంట విపత్తుల నష్టపరిహారం, భీమా పరిహారం సక్రమంగా రైతుకు అందడం లేదని, అందువల్ల రుణ భారంతో కుంగిపోతూ వ్యవసాయానికి దూరమవుతున్నా రన్నారు. రైతు, కౌలురైతులు వ్యవసాయం చేయలేని దుస్థితి ఏర్పడిందని, ఈ దశలో రైతులను ఆదుకునేందుకు సమగ్ర విధానాలు రూపొందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. అన్నమయ్య జిల్లాలో వేరుశెనగ పంట నష్టపోయిందని వేరు శనగ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నమయ్య జిల్లాను తక్షణమే కరవు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ నాయక్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సుధీర్ కుమార్,హరి, ఎమ్మార్పీఎసస నాయకులు రామాంజులు, ఏపీ ఎమ్ఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు దొడ్డి సురేష్, ఏపీ రైతు సంఘం నాయకులు భాస్కర్ రెడ్డి ఏఐటీయూసీ రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య పాల్గొన్నారు.

సీఎం జగన్ పేదల పక్షపాతి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు:- రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల పాలిట పక్షపాతి అని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఉద్ఘాటించారు. శుక్రవారం పీలేరులోని ఇందిరమ్మ కాలనీలోని గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన ఇంటింటా గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. రానున్న ఎన్నికలలో మరోసారి సీఎం చేసేందుకు ప్రతి ఒక్కరు వైసీపీని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలోపీలేరు సర్పంచ్ హబీబ్ బాషా, కాకులారంపల్లి పంచాయతీ సర్పంచ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ కృషి అమోఘం : పీలేరు పంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ హబీబ్ భాషా ఆయన కృషి అమోఘమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఇంద్రమ్మ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పట్టణంలోని బండ్ల వంకలో సుదీర్ఘకాలంగా నెలకొని ఉన్న డ్రైనేజీ సమస్య ను పరిష్కరించడంపై ఆయన సర్పంచ్‌ను అభినందించారు. పంచాయతీ అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ హబీబ్ భాషకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -రాజంపేట: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను శనివారం రాజంపేట నియోజకవర్గంలో అట్టహా సంగా నిర్వహించడం జరుగుతుందని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ముందుగా రాజంపేట తిరుపతి రోడ్డు ఇండియన్ గ్యాస్ ప్రక్కన ఉండేటటువంటి జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉదయం 10 గంటలకు కేక్ కటింగ్ చేయడం జరుగుతుందన్నారు. తర్వాత రాజంపేట ప్రభుత్వ హాస్పిటల్ లో ఉండేటటువంటి రోగులకు, బాలింతలకు, గర్భవతులకు పండ్లు మరియు బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం రాజంపేట పరిసర ప్రాంతాలలో నివసించేటటువంటి నిస్సహాయ వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర -రైల్వేకోడూరు: మండలంలో ప్రజాసమస్యలను ఎప్పటికప్పు డు పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జరిగిన చిట్వేల్ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలలో భాగంగా అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు సులభ తరంగా చేరాలన్నారు. ఇందుకోసం సరళీకరణ విధానాన్ని పాటించాలన్నారు. రాబోవు వర్షా కాలం దృష్ట్యా ఇప్పటినుంచే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గుర్తించి చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయాలన్నారు. క్లాప్ మిత్ర వారికి జీతాలు ఇవ్వలేమని సర్పంచులు సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. స్వచ్ఛ భారత్ ద్వారా జీతాలు ఇవ్వాలని కోరారు. దయచేసి గ్రామ పంచాయితీలకు ముడి పెట్టకుండా చూడాలన్నారు. ఇప్పటికే సర్పంచులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నామని సర్పంచులు పేర్కొన్నారు. ఎంపిడిఓ ఎన్.శివరామిరెడ్డి, తాహశీల్దారు శిరీష, మండలాధ్యక్షులు టి.చంద్ర, మండల ఉపాధ్యక్షులు సుబ్రమణ్యంరెడ్డి, చెవ్వు శ్రీనివాసులురెడ్డి, జెడ్పిటిసి, వైసిపి సీనియర్ నాయకులు ఎల్వీ మోహన్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఇ గిరిధర్,పిఆర్ ఎఇఇ ఆంజనేయప్రసాద్, సిడిపిఓ రాజేశ్వరి, సర్పంచులు ఎంపిటిసి లు, పంచాయితీ సెక్రటరీలు, అధికారులు పాల్గొన్నారు.

వెలిగల్లు కాలువలో పూడికతీత పనులను సత్వరమే చేపట్టాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మండలంలోని కోణంపేటకు వెళ్లే మార్గంలోనీ దోర్రిచెరువు సమీపం వద్ద జరుగుతున్న వెలిగల్లు కాలువలో పూడికతీత పనులు సత్వరమే పూర్తి చేస్తే మండలంలోని చెరువులకు నీరు అందించవచ్చునని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి లతో కలిసి దొరిచెరువు సమీపంలో జరుగుతున్న వెలుగల్లు కాలువలోని పూడికతీత పనులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలివీడు మండలంతో పాటు లక్కిరెడ్డిపల్లె మండలంలోని అన్ని చెరువులకు వెలిగల్లు నీరు చేరేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపడుతూ పూడిక తీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా కాలువలకు రైతులు మోటార్లు వేయడం గాని స్థానిక ప్రజలు కాలువలకు గండి కొట్టడం వంటి పనులు చేయకుండా వారికి ముందే సమాచారాన్ని చేరవేసే బాధ్యత అధికారులు తీసుకోవాలన్నారు. గాలివీడు మొదలుకుని లక్కిరెడ్డిపల్లె మండలంలోని చివరి చెరువు వరకు ప్రతి చెరువు కూడా వెలుగల్లు నీటిని నింపడంతో గ్రామాల్లో త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన వారం అవుతామని ఆయన తెలిపారు. సాగునీటికి కూడా కొరత లేకుండా ఉంటుందని ఈ విషయాన్ని మండలంలోని రైతులు, ప్రజలు గుర్తించి కాలువలకు గండ్లు కొట్టకుండా చూసుకుంటే అన్ని గ్రామాల ప్రజలకు నీరు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలిగల్లు సిబ్బంది, వైయస్సార్సీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోడి కత్తి శీను ఎక్కడ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : 1685 రోజులు గడిచినా జైల్లో మగ్గుతున్న ఒక దళిత బిడ్డ ఆరోజు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేదానికోసం ఒక దళిత బిడ్డ కోడి కత్తి శీనును వారు ఆడే డ్రామాలో పావుగా వాడుకున్న జగన్మోహన్‌రెడ్డి దళిత బిడ్డ కాబట్టి అతన్ని వాడుకొని వదిలేయడం జరిగింది అని కడప నగర టిడిపి ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య మాట్లాడు తూ ఒక ఎయిర్పోర్ట్ లోపలికి ఒక క్యాంటీన్లో పని చేసే దళిత బిడ్డ శీను అంత సెక్యూరిటీ ఉండంగా కోడి కత్తిని ఎలా లోనికి తెచ్చాడు అది తెచ్చి ఇచ్చింది ఎవరు? దానితో గుచ్చించింది ఎవరు శీను కూడా జగన్మోహన్ రెడ్డి అభిమాని కాబట్టి జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలని ఆశతో ఉన్నాడు కాబట్టి అతని ద్వారా వైసీపీ నాయకుడు బొత్స సత్యనారాయణ పర్యవేక్షణలో వారి మేనల్లుడు చేసిన డైరెక్షన్లో శీను ను బలి చేయడం జరిగింది. అదే వివేకానంద రెడ్డిని గొడ్డలితో మర్డర్ చేసిన కేసులో ఎనిమిదో ముద్దాయిగా ఉన్న అవినాష్ రెడ్డి కి హైకోర్ట్ ఏమో బెయిల్ ఇస్తుంది కోడి కత్తితో భుజం పైన గుచ్చిన శీనుకు మాత్రం 1685 రోజు గడిచిన బెయిలు మాత్రం రాదు జగన్మోహన్ రెడ్డి కోర్టుకెళ్లి సాక్ష్యం చెప్పారు ఎందుకనగా జగన్మోహన్ రెడ్డి కోర్టుకెళ్లి సాక్ష్యం చెప్తే కోడి కత్తి శీను బయటికి వస్తాడు జగన్మోహన్ రెడ్డి బండారం బయటపడుతుంది జగన్మోహన్ రెడ్డి అతని అవసరం కోసం దళిత జాతిని అతని ఇష్టం వచ్చినట్టు వాడుకొని వారిని నాశనం చేసే రకం అదే వారి బాబాయి హత్య కేసులో అవినాష్ రెడ్డి జైలుకు పోకుండా ఎన్ని ఎత్తులు వేశాడో ఎన్ని కుయత్తులు చేశాడో ఎవరి కాళ్లు పట్టుకున్నాడో రాష్ట్రం కాదు దేశ ప్రజలకు అందరికీ కూడా తెలుసు ఓ దళిత జాతి బిడ్డలారా అతని రాజకీయం కోసం అమ్మను చెల్లిని వాడుకొని పక్క రాష్ట్రం పంపించేశాడు .చిన్నాన్న వివేకానంద రెడ్డిని ఏకంగా పైకి పంపించి ఆ కేసును చంద్రబాబు పైకి నెట్టాలని చూసాడు. ఇంకా ఈ దళిత జాతి బిడ్డల అతనికి ఒక లెక్క మీరు ఊరికే మా జగనన్న జగనన్న అని మీ జీవితాలు నాశనం చేసుకోకండి. దళిత జాతికి ఏదైనా చేశాడంటే తెలుగు బిడ్డ తెలుగు నటసార్వభౌముడు అన్న ఎన్టీఆర్ ఆ తర్వాత అపర మేధావివైన తెలుగు రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో ఒక గుర్తింపు తెచ్చిన మన చంద్రబాబు నాయుడు కనుక ఇకమీదటైనా మీరు మేలుకొని ఎవరు మన ఎదుగుదల కోరుకుంటున్నారు. ఎవరు మనల్ని వంచిస్తున్నారు అని ఆలోచించి ఓటు వేయాల్సిందిగా మిమ్మల్ని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో ఐదో డివిజన్ ఇన్చార్జి బండి జయ శేఖర్, 39 డివిజన్ నాయకులు ఇలియాస్, గౌస్ పీర్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మేకల దేవా, తెలుగు యువత పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యలు

అంధకారంలో గ్రామం - పంచాయతీ నిధులు లేవన్న అధికారులు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రంలోని బ్రహ్మంసాగర్ ముంపువాసులైన సుమారు 30కుటుంబాలు బ్రహ్మంసాగర్ సమీపంలో ఉన్న సాలమ్మ గుడి వద్ద వెనుక నివాసం ఉంటూ చేపల వేటకు వెళ్లి జీవనం పోసుకుంటూ ఈఎస్టీ కాలనీకి సరైన మౌళిక సదుపాయాలు లేకపోవడం, రోడ్డు లేకపోవడం, కంపచెట్లలో జీవనం చేసుకుంటూ విశపురుగలతో పోరాటం చేస్తూ జీవిస్తున్నామని, విద్యుత్ దీపాలు లేకపోవడంతో విశపురుగులు కాలనీ చుట్టు తిరుగుతూ గతంలో ఓ మహిళ పాము కాటుతో మృతి చెందింది. చిన్నారులు వృద్ధాప్యంలో బయటికి రావాలన్న చీకట్లో ఉండటంతో ప్రాణాల అరిచేతులో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ బయటికి వస్తున్నారని, ఏ క్షణాన ఏం జరుగుతుంతో తెలియని అయోమయంగా ఉన్నారన్నారు. కనీసం మంచినీరుకు వెళ్లాలన్న సోటార్ మోటర్ పనిచేయకపోవడం త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు గురువుతున్నామని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పంచాయతీలో నిధులు లేవంటూ మాట చెబుతున్నారు. ప్రతి గ్రామాలలో విద్యుత్ దీపాలు లేకపోవడం, గ్రామాలలో కంపచెట్టు ఉండటంతో విశపురుగులు రోడ్లపైకి వస్తున్నాయని అధికారులు ఇప్పటికైన స్పందించాలని కాలనీవాసులు తెలుపుతున్నారు. ఈ గ్రామానికి అంగన్‌వాడి కేంద్రం లేకపోవడంతో పిల్లలు 3కిలోమీటర్లు రాలేకపోతున్నారని అన్నారు. నీటి కోసం బ్రహ్మంసాగర్ ఎడమ కాలువలోకి దిగి నీరు తెచ్చుకోవడం జరుగుతుందని గ్రామస్థులు తెలియజేస్తున్నారు. డ్రైనేజి సమస్యలు అధికంగా ఉన్నాయని, త్రాగునీటి సమస్యలు, కొన్ని కాలనీలలో పైప్‌లైన్ కూడ ఏర్పాటుచేయాలని గ్రామస్థులు, ప్రజలు కోరుకుంటున్నారు.

కవితా సరోవరం పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సంగీత విద్వాంసుడు టీవీ సుబ్బారావుపై రాసిన సంగీత ప్రస్థానం, కవితలు, గజల్స్ తో కూడిన నా కవితా సరోవరం పుస్తకాలను ప్రతి ఒక్కరూ చదివి ఆదరించాలని జిల్లాకు చెందిన అన్నమయ్య ఆర్ట్స్ అకాడమి అధ్యక్షులు గంగుల రామచంద్రారావు తెలిపారు. శుక్రవారం కడప నగరంలోని తన స్వగృహంలో నూతన పుస్తకాలను తన కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపకు చెందిన ప్రముఖ విద్వాంసుడు టీవీ సుబ్బారావు సంగీతంలో అత్యు న్నతమైన శిఖరాలను అధిరోహించి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. అంతే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆయన పేరుగాంచి జిల్లా ఖ్యాతిని నలుదిశలా చాటారని తెలిపారు. ముఖ్యంగా అన్నమయ్య కీర్తనల గురించి ప్రత్యేక పరికరంపై ఆయన ప్రతిభ దేశ వ్యాప్తంగా తెలిసి వచ్చిం దన్నారు. అటువంటి వ్యక్తి గురించి అందరికీ తెలియజేయాలన్న ఉద్దేశ్యంతో పుస్తకాన్ని రాయడం జరిగిందన్నారు. అలాగే నా కవితా సరోవరం పుస్తకంలో దేశభక్తికి సంబంధించి కవితలతోపాటు కరోనా ముడిపడిన కవితలు, గజల్స్ ప్రత్యేక ఆకర్శణగా నిలిచాయన్నారు. అటువంటి పుస్తకాలను ఉప ముఖ్యమంత్రి అంజద్బాష ఆవిష్కరించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పుస్తకాలను ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారావు, డాక్టర్ పెన్నా సగర్, వంశి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ బీమా చేయించుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతి ఒక్కరూ భీమా కలిగి ఉండాలనే ఉద్దేశంతో క్రింది స్థాయి నుండి భీమ అందుబాటులోకి తెస్తున్నట్లు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ రాకేష్ కశ్యప్ అన్నారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయము నందు కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలైనటు వంటి పోస్టర్లు ఆయన ఆవిష్కరించారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను బిసినెస్స్ కరెస్పాండెంట్స్ పాయింట్స్ వద్దనే, ఈ పథకాలలో తమ పేర్లను నమోదు చేసుకునేలా బ్యాంక్ ఛైర్మన్ రాకేష్ కశ్యప్ అన్నారు. ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ ముఖ్య ఉద్దేశమైన బీమా మరియు పెన్షన్ సదుపాయలను 10 జిల్లాలలో గల తమ శాఖల ద్వారా గ్రామాలలో ఉన్న తమ ఖాతాదారులందరికి బీసీ పాయింట్ల ద్వారా విస్తరింపజేయాలని బ్యాంక్ ఛైర్మన్ రాకేష్ కశ్యప్ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సందీప్ జె గౌరీ కెనరా బ్యాంక్ సిజిఎం కెవిఎస్ ప్రసాద్, జీఎం నాబార్డ్ రవి వర్మ, జీఎం విజయవాడ సర్కిల్ ఆఫీస్ కెనరా బ్యాంక్ ఎంఎస్ రూప ఏజీఎం పాల్గొన్నారు.

సాంప్రదాయ కుల వృత్తిదారుల బలోపేతం కోసం

ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం

---- జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ----

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గ్రామీణ ప్రాంతాలలో సాంప్రదాయ కుల వృత్తిదారులు, హస్త కళాకారుల వ్యాపారాన్ని మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకానికి శ్రీకారం చుట్టిం దని జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు ఈ పథకం అమలుకు సంబంధించి జిల్లా స్థాయి అమలు కమిటీ అధికారులతో అవగాహన సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించి అమలు తీరుపై అవగాహన కల్పించారు. సెప్టెంబర్ 17న ప్రారంభమయ్యే ఈ పథకంపై పెద్దఎ త్తున అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయి నుంచి చర్యలు తీసుకోవాలని కలె క్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. తొలుత ఈ పథకంపై గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, స్వయం సహాయక సంఘాలు, బ్యాంకర్లకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవ డంతో పాటు లబ్ధిదారులు ఆన్ లైన్ లో నమోదుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. 18 రకాల వృత్తి, హస్త కళాకారుల్లో లబ్ధిదారులను గుర్తించాల్సివుందని, లబ్ధిదారుల నమోదు ప్రక్రియపై వాలంటీర్లకు శిక్షణ నివ్వాలని తెలిపారు. నైపుణ్య కేంద్రాల నూ గుర్తించాల్సిందిగా సూచించారు. ఈ పథకం కింద తొలిదశలో అర్హులైన 18 ఏళ్లు నిండిన సాంప్ర దాయ కుల చేతి వృత్తిదారులను, కళాకారులను గుర్తిం చాలన్నారు. లబ్ధిదారుల ఆన్లైన్ నమోదు అనంతరం వెరిఫికేషన్ చేయాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జిల్లా పరిశ్రమలశాఖ అధికారి జే నాగరాజా, పిడి డిఆర్‌డిఏ సత్యానారాయణ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పి వేంకటేశ్వర రెడ్డి, డిపిఓ ధనలక్ష్మి, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి మనోహర రాజు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి బి. హరికృష్ణ, జిల్లా చేనేత మరియు జౌళి శాఖా అధికారి, కామన్ సర్వీస్ సెంటర్ జిల్లా మేనేజర్ ఎస్. సుబ్రమణ్యం, జిల్లా కార్మిక శాఖ అధికారి రంగ రాజు, ఎన్ఎసి అసిస్టెంట్ డైరెక్టర్ రాజేశ్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపల్ శివశంకర్, జిల్లా గిరిజన కార్పొరేషన్ అధికారి అబ్సోలోమ్, తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడం అభినందనీయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 1084/2,1084/3 లలో గల భూమిని కొంతమంది భూ కబ్జాదారులు ఆక్రమించి భూమి చదును చేసి చుట్టూ గోడ ఆక్రమించేందుకు చేస్తున్న ప్రయత్నాలను తహసిల్దారు గంగయ్య ఆ భూమిలో హెచ్చరిక బోర్డు పెట్టడం సంతోషతగ్గ విషయమని ఆ భూమి బాధితులు శామ్యూల్ షేక్ ఆయుబ్ లు అన్నారు శుక్రవారం వారు మీడియాతో మాట్లా డుతూ మా భూమిని కొంతమంది భూకబ్జాదారు లపై తహసిల్దార్ తో పాటు జిల్లా కలెక్టర్, బద్వేల్ ఆర్టీవో వెంకటరమణ కి పలు దఫాలుగా వినతి పత్రాలు ఇచ్చామన్నారు. అయిన భూకబ్జా అక్రమార్కుల ఆగడాలు ఆగలేదని మళ్లీ ఒకసారి ఉన్నతాధికారులకు నివేదించుకోవడంతో స్థానిక తహసిల్దార్ గంగయ్య సిబ్బందితో వెళ్లి ఈ సర్వే నెంబర్లలో గల భూములలో హైకోర్టులో కేసు నడుస్తు న్నదని ఇందులో ఎవరు దిగినా చట్టరీత్యా నేరమని తెలిపే బోర్డును ఏర్పాటు చేశారు. హైకోర్టులో సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఈ భూమిలో ఎవరు ప్రవేశించిన వారిపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. సమస్యను ఆలకించి తమ భూములలో హెచ్చరిక బోర్డు ఏర్పా టు చేసినందుకు బాధితులు చాలా శామ్యూల్ షేక్ అయుబ్ లు మండల రెవెన్యూ తాసిల్దార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాణ రక్షణ కల్పించండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బద్వేలు కోర్టులో జరిగిన కోర్టు ఫీజుల స్కామ్ విషయంలో పలువురు న్యాయవాదులు తమపై చేస్తున్న కుట్ర నుంచి తనను కాపాడాలని బాధితుడు, బద్వేలుకు చెందిన బద్వేలు శివకుమార్ కోరారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల కాలంలో బద్వేలు కోర్టులో జరిగిన కోర్టు ఫీజుల స్కామ్ లో అనేక మంది ఉన్నప్పటికీ తనను ఒక్కడిగా ముద్దాయిగా చేర్చి తమను హత్య చేసేందుకు ప్రయత్ని స్తున్నారని తెలిపారు. ఇందుకు సంబంధించి 2019 నుంచి 2022 వరకు మాత్రమే వివిధ అంశాలు వెలుగులోకి రాగా అంతకుముందు జరిగిన సంఘట నలు అనేకం ఉన్నాయన్నారు. ఈ విషయంగా తాను సుప్రీం కోర్టుతోపాటు హైకోర్టు, జిల్లా కోర్టుకు, పోర్టుపోలియో జడ్జికి ఫిర్యాదు చేయడం జరిగింద న్నారు. ఇది విచారణలో ఉండగా బద్వేలులో న్యాయవాదులుగా ఉంటున్న పలువురి నుంచి తనకు ప్రాణ హాని ఉందన్నారు. ఈ క్రమంలో జిల్లా జడ్జికి సైతం ఫిర్యాదు చేశానని తెలిపారు. చివరికి డీజీపీ, డీఐజీ, ఎస్పీలకు సైతం ఫిర్యాదులు చేసిన పత్రాలను బద్వేలు కోర్టులో ప్రైవేటు కంప్లైంట్ దాఖలు చేయడం జరిగిందన్నారు. తనకు వారిని నుండి ప్రాణహాని ఉందని అధికారులు నాకు ప్రాణరక్షణ కల్పించేలా చూడాలని ఆయన కోరారు.

9 గంటల విద్యుత్ సరఫరా ఇవ్వాలి

---- రాచపల్లి గ్రామం టిడిపి నాయకుల నిరసన ----

విశాలాంధ్ర- రామాపురం: వరి పంట సాగుకు 9 గంటలు పాటు విద్యుత్తు సరఫరా సక్రమంగా ఇవ్వాలని లేకుంటే నిరసన కార్యక్రమం చేపడతామని రాచపల్లె టిడిపి నాయకులు మదన మోహన. రవికుమార్. చాన్ భాష .రాజా. గంగిరెడ్డి. యువరాజు. రవీంద్ర రెడ్డి . సుబ్బరామ్ .నాగేందర్ రెడ్డి, జయన్న లు అన్నారు. మండలంలోని రాచాపల్లి పంచాయతీ లోని రైతు వీర నాగయ్య సాగుచేసిన వరి సాగు పంటలో వారు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో రాచపల్లె గ్రామంలో 100 ఎకరాలు పైగా వరి పంట సాగు చేశారని ఈ వరి పంట సాగు కోసం రైతులు ఎకరాకు రూ 30 వేలు నుంచిరూ 40 వేల వరకు ఖర్చు చేసి పంట సాగు చేస్తే ప్రభుత్వం 9 గంటల కరెంట్ అని కనీసం మూడు గంటలకు కూడా సక్రమంగా వదలకు పోవడంతో పంట పూర్తిగా ఎండిపోయిందని వారు అన్నారు. పంట సాగు సమయంలో 9 గంటల పాటు విద్యుత్ కరెంటు సరఫరా చేస్తే పంట చేతికి వస్తుందని లేనిపక్షంలో పంట ఎండిపోయే దశలో ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు మూడు గంటలు విద్యుత్ వదిలి ఎల్ఆర్ అంటూ అధికారులు చెబుతున్నారని వారు అన్నారు. ఈ విషయంపై అధికారులు 9 గంటలకు విద్యుత్ సరఫరా చేయకపోతే నిరసన చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. సక్రమంగా కరెంటు ఇవ్వకపోతే నిరసన కార్యక్రమాలు ప్రతిరోజు కొనసాగిస్తామని వారు అన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి రైతులను మూడు గంటలు కాకుండా తొమ్మిది గంటలు విద్యుత్తు సరఫరా సక్రమంగా వచ్చే విధంగా చూడాలని నాయకులు రైతులు కోరారు.

సిపియస్ రద్దు హామీ నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : లక్షలాది మంది ఉద్యోగుల కుటుంబాల సామాజిక భద్రతకు గొడ్డలి పెట్టులా మారిన సిపిఎస్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానంను అమలు చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని, అలా కాని పక్షంలో ఉద్యోగ ఉపాధ్యాయులు భారీ ఉద్యమానికి సిద్ధం కావాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి,రాష్ట్రకమిటీ కన్వీనర్ వాకా చంద్రశేఖర్ లు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం రీజనల్ సిపియస్ కన్వీనర్ యు.సుబ్రమణ్యం అధ్యక్షతన పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు నిర్వహించిన "సిపియస్ పై నిరసన-భవిష్యత్ కార్యాచరణ" కార్యక్రమం యందు వారు మాట్లాడుతూ,అధికారంలోకి వచ్చిన వారంలో సిపియస్ ను రద్దు చేసి,ఓపియస్ ను అమలు చేస్తామని చెప్పి,ఇపుడు మాట తప్పి,మడమ తిప్పి ప్రత్యామ్నాయంగా జిపియస్ ను అమలు చేస్తామని చెప్పడం ఉద్యోగులను నిలువునా మోసం చేయడమేనన్నారు.తమకు పాత పెన్షన్ విధానం మాత్రమే ఆమోదయోగ్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సిపిఎస్ విధానం అమలు ప్రారంభమైన సెప్టెంబర్ ఒకటవ తేదీని చీకటి రోజుగా వారు అభివర్ణించారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి తన విశ్వసనీయతను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్షేత్రస్థాయిలో ఎవరికీ ఆమోదయోగ్యం కాకున్నప్పటికీ జిపిఎస్ విధానాన్ని బలవంతంగా రుద్దడానికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్ ఘఢ్,రాజస్థాన్, జార్ఖండ్ తదితర రాష్ట్రాల్లో సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి చిత్తశుద్ధితో ముందడుగు వేస్తుంటే, స్పష్టమైన హామీ ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ లో ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు.తమది స్నేహపూర్వక ప్రభుత్వమని పదేపదే చెబుతున్న ముఖ్యమంత్రి, పాత పెన్షన్ అమలు విషయంలో దాన్ని ఆచరించి చూపాలని కోరారు. సిపిఎస్, జిపిఎస్ పేర్లతో ఉద్యోగులను మభ్య పెట్టాలనుకోవడం సబబు కాదన్నారు. పాత పెన్షన్ విధానం మాత్రమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. పెన్షన్ ప్రభుత్వాల భిక్ష కాదని, ఉద్యోగుల హక్కు అని సుప్రీంకోర్టు సైతం పేర్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. సిపియస్ రద్దు చేయాలని నినాదాలు చేశారు. త్వరలోనే భారీ ఉద్యమం చేపట్టబోతున్నామని, అందుకు ఉద్యోగ ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలన్నారు. త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు విజయభాస్కర్, రాజగోపాల్ రెడ్డి, నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, క్రిష్ణారెడ్డి మండల ప్రధానబాధ్యులు జయరామిరెడ్డి, సిద్దారెడ్డి, శ్రీనివాసులు, రఘురామిరెడ్డి బాలఓబయ్య, వెంకటరామయ్య, పుల్లారెడ్డి, బాలచెన్నయ్య, అబ్దుల్ ఉసేన్, తిరుపతిరెడ్డి, మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల మీద సచివాలయాల్లో వినతి

విశాలాంధ్ర- రాయచోటి: ప్రజానీకం ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల మీద సీపీయం పార్టీ ఆధ్వర్యాన సచవాలయాలలో వినతిపత్రాలు ఇచ్చినట్లు సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎ. రామాంజులు పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆగస్ట్ 30 నుండి సెప్టెంబర్ 4 వరకు ప్రజాసమస్య లపై సమరభేరి కాలక్రమం భాగంగా ఆగస్ట్ 30 31 లలో ప్రజా సమస్యల మీద సంతకాల సేకరణ చేసి శుక్రవారం 1,2,3,4,7 సివాలయాలలో అడ్మిషన్లు వెల్ఫేర్ లేదా కౌన్సిలర్లు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. విద్యుత్ ఆర్టీసి చెత్త ఇంటి పన్ను ఆస్తి పన్ను లను రద్దుచేయాలని నిరుద్యోగభృతి ఇవ్వాలని పరిశ్రమలను నెలకొల్పాలని మౌలికవసుతలయిన సీసీ రోడ్లు విద్యుత్ దీపాలు మరుగుదొడ్లు ఇండ్ల నిర్మాణాలు డ్రైనేజీ కాల్వలు వంటి సమస్యల ను అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. 4వ తేదీ మండల కేంద్రం వద్ద ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీయం నాయకులు ఫయాజ్ మాధవయ్య శేఖర్ నాయక్ ఓబులేసు ఈశ్వరయ్య హుసేన్ సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

పైప్ లైన్ కోసం ఘర్షణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లి మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామం బుర్ర వాండ్ల పల్లెలో శుక్రవారం వ్యవసాయ బోరు పైపులైన్ విషయంపై ఘర్షణ పడి ముగ్గురికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. పైప్ లైన్ ఘర్షణలో బాబు, నాగాంజలు, నాగరాజు లకి గాయాలయ్యాయి. పైప్ లైన్ విషయంపై మాట మాట పెరిగి ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన వీరిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం కడప రిమ్స్ కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎల్లప్పుడూ ప్రజల వెన్నంటే ప్రభుత్వం ఉంటుంది: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల వెన్నంటే ఉంటుందని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఓబనపల్లి గ్రామసచివాలయ-1 పరిధిలోని అరుంధతివాడ ఎర్రమిట్ట ఎస్టీ కాలనీ తదితర ప్రాంతాలలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని కోరారు. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలను అందించామన్నారు. ఓబనపల్లి గ్రామపంచాయతీలో లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.ఇంటింటికీ వెళ్లి అప్యాయంగా పలకరించి జగనన్న పథకాలకు సంబంధించిన బుక్ లెట్ అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, డిప్యూటీ తాహశీల్దారు డి.అమరేశ్వరి, జడ్పిటిసి రత్నమ్మ,ఎస్ఐ మోహన్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే పిఎస్ ఎంసి కృష్ణయ్య, ఉప సర్పంచ్ తోట శివసాయి, పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, బయనపల్లి ఎంపిటిసి మదన్, వివి కంద్రిక సర్పంచ్ శ్రీరాం వినోద్ కుమార్, ఎపిఎం రవికుమార్, సిసి వంకాయల మహేష్, ఎపిఓ ఉమామహేశ్వరరావు, నాగులు నాయుడు, ధనంజయనాయుడు, కనుపర్తి ఈశ్వరయ్య, నుంకేసుల భాష, కంచర్ల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు రావలసిన

పిఆర్‌సిడిఏ బకాయిలను వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు ఎం ఆర్ సి ఆవరణంలో రీజినల్ కన్వీనర్ బి. కే.సురేష్ ఆధ్వర్యం లో జరిగిన సమావేశంలో ఎస్ టి యు. ఏపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాపరాల వెంకట సుబ్బయ్య మాట్లాడుతు సిపిఎస్ అమలులోనికి వచ్చి నేటికి పంతొమ్మిదిసంత్సరాలు పూర్తి అయినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయుల జీవితాలను కార్పోరేట్ శక్తులకు తాకట్టుపెట్టి,పదవీవిరమణ తరువాత ఉద్యోగులను వారి కుటుంబాల భవిష్యత్ నడిరోడ్డున పడేలా ప్రవేశ పెట్టిన సిపిఎస్ ను, అధికారంలోకి వచ్చిన వారంలోపే రద్దు చేసి, ఓ పి ఎస్ ను అమలు చేస్తామని చెప్పిన నాటి ప్రతిపక్ష నేత నేటి మన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయకుండా, 4 సం లుగా కమిటీలతో,కల్లబొల్లి చర్చలతో కాలయాపన చేస్తూ, తీరా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మసిబూసి మారేడుకాయను చేసే చందాన తలాతోక లేని, ఎటువంటి గ్యారెంటీ లేని జిపిఎస్ ను అమలు చేస్తామని చెప్పడం ద్వారా, మరలా మనలను తీవ్ర మోసానికి గురి చెయ్యాలనే కుట్ర పన్నుతున్నారు.అదే విధంగా వై నాట్ ఓ పి ఎస్ పేరుతో విజయవాడనందు సంఘాలు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా సంఘ నాయకులను, కార్యకర్తలను ఎక్కడికక్కడ ముందస్తు నోటీసులతో అరెస్టులతో అడ్డుకోవాలని చూడడం సిగ్గు చేటు అని ఇలాంటి చర్యలను అన్నింటినీ ఖండిస్తూ సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను అమలు చేయాల్సిందే తప్ప,ఎటువంటి జిపిఎస్ ను అంగీకరించే ప్రసక్తే లేదని మీకు చేతకాకపోతే సిపిఎస్ ను అలాగే ఉంచండి, తరువాత వచ్చే ప్రభుత్వాలతోనైనా మేము సిపిఎస్ ను రద్దు చేయించుకుని, ఓ పి ఎస్ ను అమలు చేయించుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. అంతే కాకుండా ఉపాధ్యాయులకు రావలసిన పి ఆర్ సి , డి ఎ బకాయిలను వెంటనే చెల్లించాలని ,వాటితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు రావాల్సిన సరెండర్ లీవ్ అమౌంట్ రూ:800 ల కోట్లను విడుదల చేసి వారి అకౌంట్ కి జమ చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ విద్యాశాఖ కార్యాలయాల లో కాంట్రాక్ట్ పద్దతిలో పని చేస్తున్న సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, ఇటీవల పభుత్వం విలీనమైన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు కూడా జెడ్ పి పి ఎఫ్, ఈ హెచ్ ఎస్ సౌకర్యం కల్పించాలని, కస్తూర్బా బాలికల పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు మరియు మాడల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా 010 హేడ్ ద్వారా జీతాలు చెల్లించాలని , ఇటీ కాలంలో బదిలీలు మరియు పదోన్నతి పొందినా ఉపాధ్యాయులకు రావాల్సిన అరియర్ జీతాలను ఈ నెల రెగ్యులర్ ఉపాధ్యాయుల జీతాలతో పాటు వెంటనే చెల్లించలని లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్నడమైనది అన్నారు.ఈ సమావేశానికి ఎస్ టి యు మండల అధ్యక్షుడు కె.వి.రాజు, ఈశ్వరయ్య ,మనోహర్, రాజేష్, రామచంద్రుడు, నారాయణ ప్రసాద్, నాగరాజు, సుబ్బారావు, భగవాన్, ఎస్ టి యు సీనియర్ నాయకుడు రాధ నరసింహరాజు,మొదలైన వారు పాల్గొన్నారు.

కోగటం దర్గాలో అన్నదానం

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని కోగటం గ్రామ సమీపం లోని శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ అలీ బాద్షా హుస్సేనీ ఖాద్రి స్వామి దర్గా లో మొదటి సారి దర్గా ఆవరణం లో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని అచ్చుకట్ల కలాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు కలాం సాహెబ్,వెంకన్న పల్లె షరీఫ్ (ఇర్కన్)తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా మార్ల ఓబుల్ రెడ్డి

విశాలాంధ్ర-సంబేపల్లి : అన్నమయ్య జిల్లాసంబేపల్లి హైస్కూల్ నందు జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న మార్ల ఓబుల్ రెడ్డి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయ్యారు. ఈ నెల 5వ తేదీన విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోనున్నారు. మార్ల ఓబుల్ రెడ్డి ...బోధనలో మేటి: సంబేపల్లి మండలంలో యర్లగుంట నందు 1997 వ సంవత్సరంలో ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా వృత్తిలో చేరారు. అప్పటినుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు మండల రిసోర్స్ పర్సన్‌గా సేవలందించారు. అనంతరం 2019లో పదోన్నతిపై జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చేరి నేటి వరకు అక్కడే సేవలందిస్తున్నారు. తమ బాధ్యతను ఏమాత్రం విస్మరించకుండా, ఏ పాఠశాలలో పనిచేస్తున్నా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంలో, పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేయడంలో మార్ల ఓబుల్ రెడ్డి దిట్ట. అంతేకాకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, నాడు నేడు వంటి పథకాలను సమర్ధవంతంగా పాఠశాలలో అమలు చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లా సైన్స్ అధికారి గా తనదైన శైలిలో సైన్స్ కార్యక్రమాలను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. సైన్సు ఉపాధ్యాయునిగానే కాకుండా స్కౌట్ మాస్టర్ గా కూడా పనిచేస్తూ విద్యార్థులలో క్రమశిక్షణ, సామాజిక సేవ వంటి లక్షణాలను పెంపొందిస్తున్నారు. పొగాకు రహిత పాఠశాలల జిల్లా నోడల్ అధికారిగాను, విద్యార్థులలో వ్యవస్థాపకుల మనస్తత్వాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమం నకు జిల్లా నోడల్ అధికారి గా కూడా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

జిల్లాస్థాయి అవార్డు నుండి : పాఠశాలల్లో చేపట్టిన పరిశుభ్రత చర్యలు, మరుగుదొడ్ల నిర్వహణ, పచ్చదనం పెంపొందించ డంలో ఈయన చేసిన కృషికి 2015 సంవత్సరంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాన్ని అందుకున్నారు. నేషనల్ గ్రీన్ కోర్ ఉపాధ్యాయులుగా అదనపు బాధ్యతలు చేపట్టి పచ్చని చెట్లతో పాఠశాల కళకళలాడేలా చేశారు. ఈయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం సంబేపల్లి పాఠశాలను గ్రీన్ స్కూల్ పాఠశాలగా 2020 సంవ త్సరంలో జాతీయ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డును ఈయన ఢిల్లీలో స్వీకరించారు. వృతినే దైవంగా భావించి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడడం, జిల్లా సైన్స్ అధికారిగా, రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్ గా అందించిన విశేష సేవలకు గాను ప్రస్తుతం 2023 వ సంవత్సరానికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

కుటుంబ నేపథ్యం ఇలా... సొంత ఊరు బూడిదగుంటపల్లి: అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లె మండలం బూడిదగుంటపల్లె నందుకల వ్యవసాయ కుటుంబంలో మార్ల చిన్నపరెడ్డి, లక్షుమమ్మ దంపతులకు ఓబుల్ రెడ్డి జన్మించారు. ఈయన శ్రీమతి సంధ్యారాణి ప్రస్తుతం బూడిదగుంటపల్లి సర్పంచ్ గా సేవలందిస్తున్నారు. సొంత ఊరిలో ఈ దంపతులిద్దరూ దేవాలయాన్ని నిర్మించి ప్రజలలో ఆధ్యాత్మిక సౌరభాలను, భావనలను పెంపొందేందుకు కృషి చేశారు.